జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | శనివారం 4 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 68 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నెర్వ్ సెంటర్‌గా అమరావతి



- అమరావతిని నాశనం చేయాలని చూస్తే మేం శాసనం చేశాం
- అమరావతి బిల్లు ఆమోదంపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం వల్ల మనకు గుర్తింపు, గౌరవం దక్కిందని రాజధాని ఉంటేనే ఏపీకి భవిష్యత్ ఉంటుందని వెల్లడి

**అమరావతి**

దేవతల రాజధాని పేరైన అమరావతిని పలకడం ఇష్టం లేకే మావిగన్ అనే పేరు జగన్ తెరపైకి తెచ్చారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. హిందూమతంపై ద్వేషంతో తిరుమల శ్రీవారికి అపచారం తలపెట్టిన వారు అమరావతి పేరు పలకటానికి ఇష్టపడతారా అని ప్రశ్నించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ ఒంటిమిట్టలో శ్రీరామకల్యాణంలో పాల్గొన్న సమయంలో లోక్?సభలో అమరావతికి చట్టబద్దత కల్పించే బిల్లు ఆమోదం పొందిందని గుర్తుచేశారు. రాజ్యసభలో బిల్లు పాస్ అయిన వేళ పోలవరం డయాఫ్రామ్ వాల్ కూడా పూర్తి అయ్యిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా వైఎస్సార్సీపీ - మిగతా3లో



## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా
# పోలీసుల దాడులు

నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

నిందితుల నుంచి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం

**అమరావతి**

పల్నాడు జిల్లాలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠాపై పోలీసులు దాడులు నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. అందులో భాగంగా రెంటో పట్టణ - మిగతా3లో

## నా మౌనాన్ని ఓటమిగా భావించొద్దు



- పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా?
- ఆప్ ఉపనేత పదవి నుంచి తొలగించటంపై రాఘవ్ చద్దా స్పందన
- పార్లమెంటులో నా గొంతు నొక్కేందుకు ఆప్ ప్రయత్నమని వ్యాఖ్య



## విజయ్ రెండు చోట్ల పోటీ.. ఎన్నికల అఫిడవిట్లలో తేడాలు



## ఇండియన్ నేవీ అమ్ములపొదిలోకి

- అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమాన్
- శత్రువులకు చిక్కని 'తారాగిరి'
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా కమిషన్
- అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి శుక్రవారం జలప్రవేశం



## హర్మూజ్ జలసంధి సంక్షోభం

- నావికులను కోల్పోయిన ఏకైక దేశం భారత్
- హర్మూజ్ జలసంధి పునరుద్ధరణపై 60కిపైగా దేశాల సమావేశంలో భారత్ కీలక పాత్ర
- ముగ్గురు భారతీయ నావికుల మృతి, ఒకరికి గాయాలు
- ఇంధన భద్రతపై ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరిక


## ఇంకెప్పుడు అంచనాలు
# రూపొందిస్తారు?



- అధికారులపై మంత్రి నిమ్మల ఆగ్రహం
- కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనులపై మంత్రి నిమ్మల సమీక్ష
- హాజరైన ఈఎన్సీ నరసింహమూర్తి, సీఈలు, ఇతర ఉన్నతాధికారులు
- ఇరిగేషన్ అధికారుల అలసత్వంపై ఆగ్రహం

**అమరావతి**

అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, పనుల అంచనాల తయారీపై జలవనరుల శాఖ అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమానికి ఈఎన్సీ నరసింహమూర్తి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఈలు, ఇతర ఉన్నతాధికారులంతా హాజరయ్యారు. అంచనాల తయారీపై ఇరిగేషన్ అధికారుల అలసత్వంపై మంత్రి నిమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రియల్, మే నెలలో మాత్రమే చేసే పనులకు ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారని సీఈలను మంత్రి నిమ్మల ప్రశ్నించారు. గతంలో ఏప్రియల్, మేలో చేసే పనులకు జూన్?లో అనుమతులు ఇచ్చేవారని, అయితే గతంలో ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా - మిగతా3లో



## ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం

- అస్సోం ఓటర్లకు అమిత్ షా హామీలు
- ఏప్రిల్ 9న అస్సోం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- ఈ క్రమంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు

## మందుబాబులకు 'పెగ్గు' మరింత ఖరీదు!

- మద్యం తయారీలో ముడిసరుకు కంటే ప్యాకేజింగ్ ఖర్చే ఇప్పుడు కంపెనీలకు భారంగా మారింది
- ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు



## విశాఖ జోన్‌లోకి కొత్తగా
# ఏడు రైల్వేస్టేషన్లు

రైల్వే బోర్డు ఆదేశాలు

ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ విశాఖ డివిజన్‌లోకి

దక్షిణ కోస్తా రైల్వేజోన్‌పై ఏ క్షణమైనా పూర్తిస్థాయి ప్రకటన





## రాజకీయ లబ్ధి కోసమే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు

- బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు
- కేంద్రంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత జైరాం రమేశ్
- తమిళనాడు, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలని ఆరోపణ

# క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముఠా - పోలీసుల దాడులు

-మొదటిపేజీ తరువాయి

పోలీసుస్టేషన్ పరిధిలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి భారీగా సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో కొంతమంది గోవా వెళ్లిపోతున్నారని గుర్తించి, వారి ఆచూకీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. శుక్రవారం అరెస్టులు చూపించి, పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

రాష్ట్రం అన్ని చోట్ల కట్టడి చేసే ప్రయత్నాలు

కేవలం ఒక్క నరసరావుపేటలోనే కాదు ఇతర జిల్లాలలో కూడా క్రికెట్? బెట్టింగ్? రోజురోజుకు విస్తరించిపోతుంది. పట్టణాలే కాదు, గ్రామాల వరకు కూడా విస్తరించింది. ఇప్పటిదాకా పలు వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానల్స్‌తో పాటు మొబైల్ యాప్‌లు కూడా బెట్టింగ్ రంగంలో ఉన్నాయని తెలుస్తోంది. అయితే, ఈ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో చిక్కుకున్న బాధితులు తీవ్ర ఇబ్బందుల్లో పడుతున్నారు. ఆన్‌లైన్ యాడ్స్ ద్వారా వారి ఖాతాలు ఖాళీ అవుతున్నాయి.

బెట్టింగ్ మోజులో పడి కొందరు కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతుండగా, మరికొందరు మోసాలకు పాల్పడి వారి జీవితాలు నాశనం అవుతున్నాయి. రోజురోజుకీ పెరుగుతున్న ఈ మోసాల కారణంగా ప్రజలలో కలవరమే పెరుగుతోంది. ప్రభుత్వాలు ఈ సమస్యపై కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, పలు రాజకీయ నేతల అండతో ఈ బెట్టింగ్ ముఠాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి.

**ప్రధానంగా ఆన్‌లైన్ యాపులే దీనికి కారణం**

కృష్ణా జిల్లా గుడివాడలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వైఎస్సార్సీపీ మాజీ మంత్రి కొడాలి నాని అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా, బెట్టింగ్ ముఠా శిబిరాల పై దాడులు జరిపి మసాల శివ అనే అనుచరుడు, అతని నలుగురు సహచరులతో సహా అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1.05 లక్షల నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గుడివాడలోని టిడ్కో కాలనీ ఫ్లాట్లలో మసాల శివ, అతని అనుచరులు ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌పై బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మసాల శివ ఫోన్లో పలువురు పోలీస్ అధికారుల మరియు వైఎస్సార్సీపీ ముఖ్య నేతల వ్యక్తిగత నంబర్లను కూడా గుర్తించారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల నిర్వహణ కోసం కొడాలి నానికి పెద్ద ఎత్తున మసాల శివ నగదు సమకూర్చి, ఆయనతో జట్టుగా వైఎస్సార్సీపీ హయాంలో కొడాలి నాని రాజకీయ వ్యూహకర్త వినోద్ బెట్టింగ్ దందాలు నడిపించారని పోలీసులు తెలిపారు. ఇప్పటికే వినోద్‌ను అరెస్ట్ చేశారు. బెట్టింగ్ లావాదేవీలకు సంబంధించి వాట్సప్ చాటింగ్‌లు, ఫోన్ స్క్రీన్ షాట్లను గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు గుర్తించినట్లు తెలిపారు.

# నెర్వ్ సెంటర్‌గా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీ నేతలు అహంకారం ప్రదర్శిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామంటే ఎలా అని నిలదీశారు. దేశమంతా ఆంధ్రప్రదేశ్?కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారన్న సీఎం వారందరినీ తప్పుపట్టేలా వైఎస్సార్సీపీ వింత ప్రవర్తన ఉందని విమర్శించారు.

రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బీ మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతుబట్టట్లేదని మండిపడ్డారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్న చంద్రబాబు 4 ఆఫీసు భవనాలు నిర్మించేస్తే రాజధాని అయిపోదని స్పష్టం చేశారు.

నెర్వ్ సెంటర్‌గా అమరావతి: విద్య, ఉద్యోగం, విజ్ఞానం లాంటి అంశాలకు నెర్వ్ సెంటర్?గా అమరావతి మారుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతి అభివృద్ధితోపాటు విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం పూర్తయితే అభివృద్ధి ఆటోపైలట్‌గా జరిగిపోతుందన్నారు. ప్రపంచంలోని వేర్వేరు ప్రాజెక్టులు ఈ మోడల్‌లోనే అభివృద్ధి అయ్యాయని తెలిపారు. 2029లో మళ్లీ ప్రధాని మోదీతో ఈ ప్రాజెక్టులన్నీ ప్రారంభింపచేస్తామన్నారు. అమరావతి అజేయం, శాశ్వతం, అన్ స్టాపబుల్ దీనికి అడ్డంకి కలిగించాలని చూస్తే వారివి పగటి కలలుగానే మిగిలిపోతాయని సీఎం స్పష్టం చేశారు.

దేశానికి అమరావతి ప్రైడ్‌గా నిలుస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. అందుకే అమరావతి తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే దానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని వివరించారు. బ్లూ, గ్రీన్ సిటీగా, అధునాతన నగరంగా అమరావతిని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశామన్నారు. రహదారులు, విద్యుత్ కోసం డక్ట్?లు, క్లీన్ అండ్ గ్రీన్ విధానంలో చేపట్టామన్నారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

తెలంగాణకు మేము వ్యతిరేకం కాదు: రాష్ట్ర విభజన నాటి కష్టాలను చంద్రబాబు గుర్తుచేశారు. తెలంగాణకు తాము వ్యతిరేకం కాదని మొదటి నుంచీ చెప్తున్నానని ఆ రాష్ట్రానికి నష్టం కలగాలని ఎప్పుడూ కోరుకోనని తేల్చిచెప్పారు. తెలంగాణకు హైదరాబాద్ ఉందన్న సీఎం మనకి అలాంటి నగరం కావాలని ఒక సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో అమరావతి ఉందని తెలిపారు. అమరావతి కి అటు 12, ఇటు 12 పార్లమెంట్ స్థానాల మధ్యలో ఉందన్నారు. అమరావతి పేరుకి ప్రదేశానికి ఒక చరిత్ర ఉందని గుర్తుచేశారు.

అమరావతిని వ్యతిరేకించినా గత పాలకులు గతిలేని పరిస్థితిలో ఇక్కడి నుంచే పాలన సాగించారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. భూములు ఇచ్చిన వారంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే అమరావతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. శంషాబాద్?లో భూములు ఇచ్చిన వారంతా కోటీశ్వరులు అయ్యారని గుర్తుచేశారు. నాలెడ్జి ఎకానమీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు వేసిన పునాదుల వల్ల మోస్ట్ లివబుల్ సిటిగా అది మారిందన్నారు. వైఎస్సార్సీపీ వాళ్లు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు.

నేను కూడా స్వీట్ తింటా: అమరావతిని వైఎస్సార్సీపీ నాశనం చేస్తే తాము శాసనం చేశామని సీఎం తెలిపారు. ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత లభించటం ప్రజా విజయమన్నారు. అమరావతికి చట్టబద్ధత లభించినందుకు మీడియా ప్రతినిధులందరికీ స్వయంగా స్వీట్లు పంచారు. ఆనందంలో ఇవాళ తాను కూడా స్వీట్ తింటానంటూ చంద్రబాబు రుచి చూశారు. రాష్ట్రం, దేశం నాశనమైనా పర్లేదు తమకు స్వార్థ రాజకీయమే ముఖ్యం అన్నట్లు వైఎస్సార్సీపీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు.

అమరావతి అడుగు పడిన సమయంలోనే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని దుయ్యబట్టారు. అమరావతిపై వ్యతిరేకతతో ప్రపంచబ్యాంకుకు కూడా లేఖలు రాయడం సహా అరాచకం సృష్టించే ప్రయత్నించారని విమర్శించారు. అమరావతిని ఎడారి, శ్మశానం అనడంతో పాటు భూకంపాలు వస్తాయని తప్పుడు ప్రచారం చేశారని ఆక్షేపించారు. ఎన్ని విధాలా రాజధానిని నష్టపరచాలో అంతా చేశారని ఇప్పటికీ చేస్తునే ఉన్నారని ధ్వజమెత్తారు.

# అమరావతిలో లెక్క తప్పిన వైసీపీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై వారం రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కూటమి పార్టీలు చాలా దూకుడుగా రాజకీయంగా ఎత్తులు వేస్తూ గేమ్‌లో పైచేయి సాధించాయి. కానీ ఈ విషయంలో వైసీపీ మాత్రం మరోసారి సెల్ఫ్‌గోల్స్‌తో మరోసారి అబాసుపాలైంది. అమరావతి అనే ఎమోషన్‌ను క్యారీ చేయడంలో కూటమి పార్టీలు ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయిందని చెప్పవచ్చు. ఈ విషయంలో విధానం అంటూ లేకుండా వైసీపీ తీవ్రంగా విమర్శలు పాలైంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే సందర్భంలో కూడా తన వాదనను బలంగా చెప్పలేకపోయింది. అన్ని పార్టీలు ముక్తకంఠంతో అమరావతికి జై కొడితే ఒక్క వైసీపీ మాత్రమే తన స్టాండ్ ఏంటో చెప్పలేక చతికిలపడింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న టైంలో శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ, టీడీపీ లీడర్లంతా గ్యాలరీల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్‌తోపాటు లోక్‌సభ ఎంపీలంతా కూడా అక్కడ కూర్చొని చర్చ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇది చూడటానికి సాధారణ విషయమే కావచ్చు కానీ, ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ అమరావతిపై వారికి ఉన్న ఎమోషన్ ఎలాంటిదో అంటూ కితాబు ఇచ్చారు. దీని అక్కడ ఉన్న వారంతా చప్పట్లు కొడుతూ స్వాగతించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత అందరూ లేచి సభకు నమస్కరించారు. హర్షధ్వానాలు చేశారు. అక్కడి వారంతా జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అమరావతి అనే ఎమోషన్‌ను పార్లమెంట్‌లో క్యారీ చేయడంలో కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయ్యింది. అందుకే అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. ఎన్డీఏ, ఇండి కూటమి పార్టీలు అన్నీ జై అమరావతి అని నినదించాయి. ఇంతటి కీలకమైన ఘట్టంలో వైసీపీ పాత్ర లేకుండా పోయింది. దీనికి ఆ పార్టీ కన్ఫ్యూజన్ స్టాండే కారణం. సందర్భానుసారం స్టాండ్ మారుస్తూ అటు పార్టీ క్యాడర్‌ను, ఇటు ప్రజలను డైలమాలో పడేసింది. అసలు అమరావతిని వ్యతిరేకిస్తున్నారో చెప్పలేదు. సమర్థిన్నారో చెప్పడం లేదు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎత్తున్న మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకుంది. రోజుల వ్యవధిలోనే రకరకాల రంగులు మార్చి అటు సభల్లో ఇటు ప్రజల్లో చులకనైంది. తెలంగాణ ఏర్పాటుకు టీడీపీ వ్యతిరేకమా అనుకూలమా అంటే పార్టీ అధిష్ఠానం నాడు దక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. 2009లో తెలంగాణకు జై కొట్టిన తర్వాత మళ్లీ ప్లేట్ మార్చింది. ఇక్కడ ఆంధ్రప్రాంతంలో జై సమైక్యాంధ్ర నినాదం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోవాలని కోరడం, చంద్రబాబు రెండు



కళ్ల సిద్ధాంతం ఇలా భిన్నమైన స్టాండ్‌తో జనాలను కన్ఫ్యూజ్ చేసింది. అదే తర్వాత తెలంగాణ పార్టీ తుడిచిపెట్టుకు పోవడానికి ఒక కారణం అయ్యింది. అయితే చివరకు క్లైమాక్స్‌లో మాత్రం తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చి తెలంగాణకు జై కొట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆ పార్టీపై ప్రజలకు అనుమానం అలానే ఉండిపోయింది. ఇప్పుడు వైసీపీ అదే స్థితిలో ఉంది. 2019కు ముందు అమరావతికి జగన్‌తోపాటు పార్టీ నేతలంతా జై కొట్టారు. అధికారంలోకి వస్తే టీడీపీ చేసిన దానికంటే ఎక్కువ చేస్తామనీ హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు అంటూ సరికొత్త మ్యూజిక్ స్టార్ట్ చేసింది. అంతే రాజధాని ప్రాంత రైతులంతా రోడ్లపైకి వచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ నాడు వారికి పోటీగా మూడు రాజధానులు కావాలనే వాదనలో అమరావతిలోనే ప్రత్యేక ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కనీసం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలేంటీ, మూడు రాజధానుల విధానం ఎందుకు ఎంచుకున్నామో అనే విషయాన్ని వివరించే ప్రయత్నం చేయలేదు. ఉక్కుపాదం మోపి ఉద్యాన్ని అణచివేయాలని చూశారు. వారిపై తీవ్రమైన విమర్శలు చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఇలా చేసి వారిపై సానుభూతి వచ్చేలా చేశారు. అప్పటి వరకు రాజధాని రైతులు గురించి పెద్దగా పెట్టించుకోని వారంతా కూడా తెలుసుకోవడం మొదలు పెట్టారు. డబ్బులు తీసుకోకుండా ప్రభుత్వంపై నమ్మకం భూములు ఇచ్చిన రైతుల పట్ల ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందా అనేలా వైసీపీ చేసింది. దీంతో అప్పటి వరకు లేని ఒక ఎమోషన్ కనెక్షన్ వారితో ఏర్పడింది. వీటికి తోడు వైసీపీ ఎత్తుకున్న మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైజాగ్‌లో రుషి కొండను బద్దలు కొట్టి కట్టుకున్న ప్యాలెస్ కూడా నెగెటివ్ భావన వచ్చింది. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కూడా వైసీపీ అంగీకరించడం లేదు. అలాగనే మూడు రాజధానులకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని చెప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎన్నికల వరకు మూడు రాజధానులు అంటూ ప్రచారం చేసిన ఆ పార్టీ తర్వాత సైలెంట్ అయిపోయింది. అమరావతిలో అభివృద్ధి జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలు పెట్టింది. ఇప్పుడు తేల్చుకోవాల్సిన వచ్చిన సందర్భంలో కూడా అసెంబ్లీకి వెళ్లకుండా, పార్లమెంట్‌లో వాదన గట్టిగా వినిపించకుండా తేలిపోయింది. అమరావతికి అనుకూలంగా ఉన్నామంటూనే బిల్లును వ్యతిరేకిస్తున్నామని అటూఇటూ కాని స్టేట్మెంట్‌తో అబాసుపాలైంది. లోక్‌సభలో, రాజ్యసభలో రెండింటిలో అన్ని పార్టీలు అమరావతి వర్ధిల్లాలంటూ దీవిస్తుంటే వైసీపీ మాత్రం శాపనార్థాలు పెట్టి బయటకు వచ్చేసింది. అన్నింటికి తోడు జగన్ చేసిన మావిగన్ కూడా తీవ్ర విమర్శలకు ట్రోలింగ్‌కు గురైంది. చంద్రబాబు విమర్శించినట్టు అమరావతి అనడం కూడా జగన్‌కు ఇష్టం లేదని అందుకే పూటకో నినాదం చేస్తున్నారని అన్నట్టుగానే వారి తీరు ఉంది. ఇలా అడుగడుగునా తప్పుల మీద తప్పులు చేస్తూ అమరావతి ప్రాంతానికే కాకుండా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు వైసీపీ దూరంగా జరిగిపోయింది. అందుకు భిన్నంగా టీడీపీ. అమరావతి రాగం ఎత్తుకున్నప్పటి నుంచి వారి పార్టీ లీడర్లంతా ఒకటే మాటపై ఉన్నారు. జగన్ మూడు రాజధానుల ఎత్తుగడను కూడా లెక్క చేయకుండా అన్ని ప్రాంతాల్లో ఒకే నినాదం ఉండేలా చూసుకున్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాజధానికి పైస ఆశించకుండా రైతులు భూములు ఇచ్చిన విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా అని చెప్పి కొన్ని బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు టీడీపీ నేతలు ఎవరూ ప్రాంతంలో ఇళు నిర్మించుకోవడానికి ప్రయత్నించ లేదు. విజిటింగ్ లీడర్స్ అంటూ విమర్శలు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడ్డారు. అక్కడ వైజాగ్‌లో జగన్ తన కోసం ప్యాలెస్ రెడీ చేసుకోవడం, ఇక్కడ చంద్రబాబు తనకంటూ ఇంటిని నిర్మించుకోకపోవడం కూడా కలిసి వచ్చింది. సంక్షోభంలోనే అవకాశాలు వెతుక్కునే చంద్రబాబు అమరావతి రైతుల ఉద్యమం, నాటి ప్రభుత్వం వారిని చిత్రవధ చేసిన పరిణామాలను తనకు రాజధానికి అనుకూలంగా ప్రజలను ఏకం చేయడానికి చేసుకున్నారు. అమరావతి రైతులను టీడీపీ వదిలేస్తుందని ప్రచారం చేసిన వైసీపీ అక్కడి రైతులను పట్టించుకోకుండా తప్పుల మీద తప్పులు చేసింది. రైతులను పట్టించుకోదని విమర్శలు ఎదుర్కొన్న టీడీపీ మాత్రం వారిని నమ్ముకొని, ఉద్యమాలు చేసి సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్ర ప్రజలందరితో జై అమరావతి అనేలా చేసింది. రాష్ట్ర ప్రజలతోనే యావత్ దేశ ప్రజలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమే అని నినదించేలా చేసింది. అమరావతి నినాదాన్ని పట్టుకొని టీడీపీ వంద మెట్లు పైకి ఎగబాగితే, పూటకో నినాదంతో వైసీపీ మరింత కిందికి జారిపోయింది.

## ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారు?

-మొదటిపేజీ తరువాయి

కాకుండా, ఇరిగేషన్ అధికారులు తీరు మార్చుకోవాలని మంత్రి సూచించారు. అధికారులకు దిశానిర్దేశం చేసిన నిమ్మల: అందుకు అనుగుణంగా ఆదివారం సాయంత్రంలోగా అధికారులు సంబంధిత అంచనాలను సమర్పించాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. ఒకవేళ గడువులోగా అంచనాలు సమర్పించని సీఈలు సోమవారం అమరావతి సచివాలయంకి వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాలని మంత్రి హెచ్చరించారు. కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికలు తీయకపోవడంతో సాగునీరందక గత 5 ఏళ్ల పాలనలో రైతులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక అత్యవసర పనుల కింద నిధులు కేటాయించి, చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా, కాలువల మరమ్మతుల పనులను చేపట్టామని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు అనేది బహూళార్థ సాధక ప్రాజెక్టుగా రూపొందుతుందని మంత్రి నిమ్మల అన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా మార్చేటటువంటి ప్రాజెక్టుగా ఉండనుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగానే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన పనులన్నీ ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి నిమ్మల వెల్లడించారు. అయితే ఈ పోలవరం ప్రాజెక్టును గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రశ్నార్థకంగా చేసేసిందని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిన పెడుతుందని నిమ్మల తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన గవర్నర్: అదే విధంగా 2027 సంవత్సరానికల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు ఏ విధమైన లక్ష్యం పెట్టారో ఆ లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయని మంత్రి నిమ్మల వివరించారు. అంతేకాకుండా సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పోలవరానికి విచ్చేసి ప్రాజెక్టు పనులను పరిశీలించడం ఎంతో శుభపరిణామమని మంత్రి అన్నారు. కొత్త డయాఫ్రం వాల్? నిర్మాణాన్ని గతేడాది 2025 జనవరి 18వ తేదీన మొదలుపెడితే పూర్తయ్యే పరిస్థితి వచ్చిందని నిమ్మల తెలియజేశారు.

పోలవరం నిర్వాసితులకు కాలనీలు: పోలవరం డ్యాం నిర్మాణానికి సంబంధించిన పనులు ఎంతో శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి నిమ్మల సంతోషం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టుపై ఆశలు వదిలేసుకున్న రైతులు ఇప్పుడు భరోసా వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అదే విధంగా పోలవరం నిర్వాసితులను దృష్టిలో ఉంచుకుని వారికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నాం. పోలవరం నిర్వాసితుల కోసం నిర్మించేటటువంటి కాలనీలకు దాదాపు రూ.500 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిసినప్పటికీ వారి శ్రేయస్సుకే ప్రథమ ప్రాధాన్యతను ఇచ్చి ప్రస్తుతం నిర్మాణాలను చేపడుతున్నామని మంత్రి నిమ్మల వివరించారు.

## విశాఖ జోన్‌లోకి కొత్తగా ఏడు రైల్వేస్టేషన్లు

విశాఖ కేంద్రంగా ఏర్పడిన "దక్షిణ కోస్తా" రైల్వే జోన్ పరిధికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. విశాఖ జోన్?లోకి కొత్తగా ఏడు రైల్వే స్టేషన్లు రానున్నాయి. రాష్ట్రంలోని పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ ఇప్పటి వరకు ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో కొనసాగింది. అయితే తాజాగా ఈ రెండు ప్రాంతాలను విశాఖ డివిజన్ పరిధిలోకి మారుస్తూ రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో విశాఖ జోన్?కు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్? "ఖుర్దా" డివిజన్ పరిధిలోని 7 స్టేషన్లు బదిలీ చేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది.

విశాఖ కేంద్రంగా ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు మారుస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు సౌత్ కోస్ట్, ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్లకు రైల్వే బోర్డు నుంచి గురువారం ఉత్తర్వులు అందాయి. ఈ నిర్ణయంపై ఉత్తరాంధ్ర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి "ఖుర్దా" డివిజన్‌లో కొనసాగితే ఆ సెక్షన్ ఒడిశాలోని భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న "ఈస్ట్ కోస్ట్ జోన్" పరిధిలోకి వెళ్లిపోయేది.

విశాఖ కేంద్రంగా ప్రకటించిన దక్షిణ కోస్తా రైల్వేజోన్ పై ఏ క్షణమైనా పూర్తిస్థాయి ప్రకటన వచ్చే అవకాశం ఉందని దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్?కు సంబంధించిన భవనం సిద్ధం అవుతుందని, అధికారుల బదీలీల ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

జోన్ పరిధి, ఎన్ని కిలోమీటర్లు ఉంటుంది, ఏయే డివిజన్లు ఉంటాయి, వాటి పరిధి, స్టేషన్లు, ఇతరత్రా వివరాలన్నీ ఏ క్షణంలో అయినా వెలువడచ్చన్నారు. కాజీపేట డివిజన్?పై సౌత్ కోస్ట్ మధ్య రైల్వే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అసలు డివిజన్ ఏర్పాటు ఆలోచనే లేదని స్పష్టం చేశారు. రైల్ నిలయంలో జరిగిన మీడియా సమావేశంలో జోన్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను ఆయన ప్రస్తావించారు. 2025-26 సంవత్సరంలో జోన్ నమోదు చేసిన అత్యుత్తమ పనితీరు వివరాలను వెల్లడించారు.

"దక్షిణ కోస్తా రైల్వేజోన్ పై ఏ క్షణమైనా ప్రకటన వచ్చే అవకాశం ఉంది. సౌత్ కోస్ట్ రైల్వేజోన్ భవనం, అధికారుల బదీలీల ప్రక్రియ కొనసాగుతుంది. 2025-26ఏడాదిలో జోన్ నమోదు చేసిన అత్యుత్తమ పనితీరు కనబరిచింది."

సిక్కోలు రైతన్నలను ఇది శుభవార్త: ఇప్పటివరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఉన్న ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య రైల్వే ప్రాంతం ఉంది. ఇప్పుడు ఆ రెండు ప్రాంతాలను విశాఖ కేంద్రంగా ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి చేరినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

"ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ ఖుర్దా డివిజన్ పరిధిలోని ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లు విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్?కు బదిలీ చేస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు విడుదల చేయడం ఆనందంగా ఉంది. నా అభ్యర్థనకు కార్యరూపం దాల్చుతూ ఉత్తర్వులు విడుదల చేసిన రైల్వే బోర్డు, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, ప్రధాని మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు.

శ్రీకాకుళం జిల్లా, ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇది చిరస్మరణీయమైన రోజుగా ఆయన అభివర్ణించారు. వంశధార నదిపై నేరడి బ్యారేజీ నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. సిక్కోలు రైతన్నలకు ఇది శుభవార్త అని హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ ఆధారిత శ్రీకాకుళం జిల్లా భవిష్యత్తుకు ఇది చరిత్రాత్మక మలుపుగా రామ్మోహన్ నాయుడు అభివర్ణించారు.

## చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

**తిరుపతి :** ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనుమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను కర్ణాటక నుంచి వచ్చే భారీ వాహనాలు తమిళనాడులోని పోర్టుకు చేరుకునేందుకు వీలుగా నిర్మించారు. ఈ హైవేలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర మాత్రమే ఉంటాయి.నగరి, ఎస్ఆర్‌పురం, అనుపల్లె, అరతల, నరసింహాపురం, పల్లిపట్టు, ఊతుకోట, కుమారరాజపేట, వీరకావేరిరాజపురం, పొందవాక్కం దగ్గర ఇంటర్ చేంజ్‌లు ఉంటాయి. ఈ హైవే దాదాపుగా పనులన్నీ పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి వాహనాలను అనుమతించనున్నారు. ఈ గచిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్ని 2022లో రూ.4వేల అంచనా వ్యయంతో నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి కనెక్ట్ చేశారు. ఈ హైవేతో చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట దక్కింది.బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కూడా చిత్తూరు మీదుగా వెళుతోంది. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి.కోట మధ్య రాకపోకలకు అనుమతించారు. మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

# ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధతతో దీపాంతులు వెలిగించి సంబరాలు జరుపుకున్న గుంతకల్లు జనసేన శ్రేణులు

## పార్లమెంట్లో సహకరించిన, పార్టీలకు, నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాజధా నిగా అమరావతికి చట్ట భద్రత కల్పించే బిల్లు నేడు రాజ్యసభ లో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గుంతకల్లు జనసేన నాయకులు పండగ వాతావరణంలో సంబరాలు జరుపుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ జనసేన పార్టీ కార్యాలయంలో దీపాలు వెలిగించి మన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఐక్యతను చాటి చొప్పారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లా డుతూ ప్రజా రాజధానికి చట్టబద్ధత రావడం అత్యంత ఆనందకరమైన రోజు అని, అమరావతి పునర్నిర్మాణానికి కేంద్ర తగిన విధంగా సహకరి స్తోంది. అమరావతి ప్రాధాన్య తనను కేంద్రం గుర్తించింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి పునర్ని ర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. బడ్జెట్ లో అమరావతికి తగని ప్రాధా న్యం ఇవ్వడం వల్ల అమరావ తి పనులు వేగం పుంజుకో వడం జగన్ రెడ్డి జీర్ణించు కోలేకపోతున్నారు. ప్రజలను భయపెట్టేలా, పెట్టుబడిదారు ల్లో అయోమయం నెలకొల్పే లా మరోసారి మూడు రీజియన్లు అంటూ నాటకం మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్ కు ఒకే రాజధాని అది అమరా వతి మాత్రమే. ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యా ణ్ పర్యటనలు చేస్తున్నారు అని జగన్ రెడ్డి ఆరోపిస్తున్నా రు. పవన్ కళ్యాణ్ ఎన్ని రోజులు.. ఎక్కడ ఉంటున్నా రో.. ఎలా పాలన చేస్తున్నారో జగన్ రెడ్డి ఒకసారి పరిశీలిస్తే పవన్ కళ్యాణ్ పనితీరు అర్థం అవుతుంది. 25వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖ ను ఒకటో స్థానానికి తీసుకువ చ్చిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుంది. కనీసం సచివాల యానికి కూడా వెళ్లకుండా సెట్లు వేసి పరిపాలన చేసిన మీరు.. పవన్ కళ్యాణ్ ని అనడానికి సరిపోరు. అమరావతికి వైసీపీ వ్యతిరేకం అని ప్రజల ముందు చెప్పండి. అంతేగాని లేనిపోని కారణా లు చెప్పి పార్లమెంట్లో రాష్ట్ర రాజధాని బిల్లుకు మద్దతు ఇవ్వకకపోవడం వైసీపీ కుట్రపూరిత ఆలోచనలకు ప్రతిరూపం దీన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. జగన్ రాజ్యాంగంలో రాజధాని అనే పదం లేదు అని చెప్తున్నారు.. మీ హయాంలో మరి మూడు రాజధానులు అని ఎలా అన్నారు...?. ఈ పేర్లు పిచ్చి, రంగులు పిచ్చి మీకు ఎప్పటికీ పోదు. వైసీపీకి ప్రజలు 11 ఇచ్చినా బుద్ధి రాలేదంటే... మరోసారి దీనిపై ప్రజలు కూడా సీరియస్ గా ఆలోచిం చి... అవి ఇవ్వడం కూడా వృధా అనేలా వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా తీర్పు ఇస్తారు అని ఘాటుగా స్పందించారు. ఆంధ్రుల రాజధాని అమరావ తికి చట్టబద్ధత రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తూ ముఖ్యంగా కొణిదల పవన్ కళ్యాణ్ పోరాటాన్ని జనసేన శ్రేణులు కొనియా డారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు సుంకమ్మ,, ఈరమ్మ, జనసేన పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, పామయ్య, కథల వీధి అంజి, ముద్దుల పురం ప్రసాద్,గాజుల రాఘవేంద్ర, ఆటో కృష్ణ, మైనారిటీ నాయకుడు దాదు, ధోనిముక్కల విజయ్, అమర్, లారెన్స్, కసాపురం రామాంజి, ఆటో బాషా, గిరిధర్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాక పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు







**అవినీతి రహిత పాలన అందించిన సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు**

**ముఖ్య అతిథులుగా హాజరైన మువ్వా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**స్పెషల్ ఆఫీసర్‌కు సాదర స్వాగతం**

**ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండల కేంద్రమైన ఎటపాక మేజర్ పంచాయతీ పాలక వర్గ పదవీ కాలం ముగియడంతో, శుక్రవారం నాడు పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గత ఐదు సంవత్సరాలుగా సేవలు అందించిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంలో ఎటపాక మేజర్ పంచాయతీకి నూతనంగా నియమించబడిన స్పెషల్ ఆఫీసర్ మండల ఎంపీడీఓ ఎల్. విజయ దత్తుని దుశ్శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సాదరం గా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాసరావు మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు గత ఐదేళ్లుగా ఎటువంటి అవినీతికి తావు లేకుండా, పారదర్శకంగా పాలన సాగించారని కొనియాడారు. ప్రజలందరి మన్ననలు పొంది, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఇలాంటి నాయకుడి పదవీకాలం ముగియడం కొంత బాధాకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కారం వెంకటేశ్వర్లు మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, ఐటీడీపీ ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వీడ్కోలు పొందిన వారిలో వార్డు సభ్యులు అలవాల వెంకట్రా వు, ఊకె రవి, సీసం వెంకటేశ్వర్లు, కొండిపాటి శ్రీనివాసరావు, పెద్దినేని వరలక్ష్మి, కాక చిన్నక్క ఉన్నారు. అలాగే పార్టీ నాయకులు ఊకె ముత్తయ్య, మువ్వా రాము, తుర్రం సూర్యం, అనుగోజు మురళి, దాడి ప్రవీణ్, దాడి రమేష్, దాడి రామకృష్ణ, పాలడుగు నవీన్, సగుర్తి ప్రసాదు, కళ్యాణం రామకృష్ణ, కోడె కాంతారావు, గోసుల వీర్రాజు, పాశం రాజు, అది సత్యనారాయణ, సోయం సుక్రం, అనుగోజు అశోక్ మరియు సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నాయిగూడెంలో ఆధ్యాత్మిక శోభ.. ముత్యాలమ్మ ఆలయానికి శంకుస్థాపన





**గ్రామస్తుల ఐకమత్యంతో వైభవంగా భూమి పూజ కార్యక్రమం**

ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):ఎటపాక మండలం పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో నిర్మించనున్న నూతన ముత్యాలమ్మ తల్లి ఆలయానికి శుక్రవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారి పక్కన నిర్మించనున్న ఆలయానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కన్నపరాజు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు ముఖ్య అతిథులుగా హాజరై శాస్త్రోక్తంగా ప్రారంభించారు. అమ్మవారికి పసుపు, కుంకుమలు, నవధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తుల ఐకమత్యంతో ఆలయ నిర్మాణానికి ముందుకు రావడం అభినందనీయమని, ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భక్తి వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈరోజు గుడ్ ఫ్రైడే(శుభ శుక్రవారం) సందర్భంగా

**మెలియాపుట్టి (ప్రతినిధి ) పి. రవికుమార్**



**ప్రజా జ్యోతి ఏప్రిల్ 03:** మెలియాపుట్టి మండల కేంద్రంలో గల చర్చిలో ప్రకాష్ పాస్టర్ గారి ఆధ్వర్యంలోనూ, చాపర గ్రామంలో గల మున్న చర్చి లో మెట్ట విక్టరీ జోసెఫ్ పాస్టర్ గారి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే నీ యేసు ప్రభువు భక్తులు భక్తిశ్రద్ధలతో చర్చలలో ప్రార్థనలు జరిపి ఏసు ప్రభువుని ఆరాధించడం జరిగినది ఈ గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చలలో శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ(కార్యనిర్వహణ కార్యదర్శి) అనపాన. రాజశేఖర్ రెడ్డి పాల్గొని సమాజాన్ని శాంతియుతంగా పెంచడానికి ప్రేమను పెంచి ఏసుప్రభు వారు శిలువెక్కిన దినాన్ని గుడ్ ఫ్రైడే (శుభ శుక్రవారం)గా భక్తులు జరుపుకొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకోవాలని కోరడం జరిగింది గుడ్ ఫ్రైడే సందర్భంగా సమాజానికి ప్రజలకు మంచి జరగాలని నిత్యము ప్రార్థనా మందిరంలో ఏసుప్రభు వారికి ఆరాధిస్తున్న ప్రకాష్ పాస్టర్ గారిదంపతులకు, మరియు మెట్ట విక్టర్ జోసెఫ్ దంపతులకు ఘనంగా సన్మానించి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలను తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి తో పాటుగా జనసైనికులు పట్నాన ఈశ్వర్ రెడ్డి, చింతల ప్రశాంత్ మరియు ఏసుప్రభువు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థన చేయడం జరిగినది

## యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో వంట సరుకులు పంపిణీ




**గుంతకల్లు ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ బిషప్ బూదాల గబ్రియేల్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ గిద్యోను, ఆధ్వర్యంలో పట్టణంలోని అనురాగ వృద్ధాశ్రమము బియ్యం కందిపప్పు మంచి నూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అనిల్ బాబు, జాయింట్ సెక్రెటరీ నాగేష్ పాల్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ పాస్టర్ పారా డేవిడ్, అసిస్టెంట్ సెక్రటరీస్ పాస్టర్ మోజెస్,పాస్టర్ జాషు వా, ట్రెజరర్ బ్రదర్ యోహాన్, గౌరవ సలహాదారులు పాస్టర్ జయరాజు, ఆడిటర్ బ్రదర్ కిషోర్ కుమార్, ఈసీ మెంబ ర్స్ పాస్టర్ మార్క్, బ్రదర్ అనిల్ కుమార్, ఆశ్రమము ఇంచార్జ్ గాయత్రి పాల్గొన్నారు.

## పాతపట్నం ఆర్.ఓ.బి పనుల్లో కీలక మార్పులు అదనంగా 15 కోట్లు మంజూరు



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ ఆలయ సమీపంలో జాతీయ రహదారి 326గూ పై నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఆర్.ఓ.బి పనుల్లో స్థానికులు, భక్తుల కోరిక మేరకు కీలక మార్పులు చేపట్టడం పట్ల ప్రాంతీయ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ మార్పుల అమలుకు జాతీయ రహదారుల సంస్థ అదనంగా 15 కోట్ల నిధులను మంజూరు చేయడం ప్రాజెక్టుకు మరింత ప్రాధాన్యతను తెచ్చింది.ఈ మార్పులతో ఆలయ ప్రాముఖ్యతకు ఎటువంటి భంగం కలగకుండా పరిరక్షణ కల్పించడమే కాకుండా, ప్రతి ఏడాది జరిగే మహా జాతర ఉత్సవాలు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించుకునే అవకాశం కలుగనుంది. అదేవిధంగా స్థానిక ప్రజల రోజువారీ రాకపోకలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సైతం సౌకర్యవంతంగా కొనసాగేందుకు వీలు కలుగుతుంది.ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా పేరొందిన శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఎటువంటి ప్రాంగణం దెబ్బతినకుండా చూసే విధంగా మార్పులు చేయాలని స్థానికులు కోరగా, ఆ విజ్ఞప్తికి స్పందించిన కేంద్రమంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు తక్షణమే సంబంధిత అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకోవడం విశేషం. అలాగే ఆంధ్ర ఒడిశా ప్రాంతాలను అనుసంధానం చేసే ఈ కీలక జాతీయ రహదారి ప్రాజెక్టులో నా అభ్యర్థన మేరకు మార్పులు ఆమోదించి అదనపు నిధులు మంజూరు చేయించినందుకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గాడకారి, జాతీయ రహదారుల సంస్థకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాతపట్నం ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు, భక్తులకు, స్థానికులకు పెద్ద ఎత్తున సౌలభ్యం కలగనుంది. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడనుంది.

## పంచాయతీల్లో నేటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన




**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది.**గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన శుక్రవారం నుంచి అమ ల్లోకి రానుంది. 13,100 పంచాయతీల్లో సర్పం చులు, వార్డు సభ్యుల ఐదేళ్ల పదవీకాలం గురువారంతో ముగిసింది. లి మరో 250 పంచాయతీల్లో కోర్టు కేసులు, ఇతరత్రా కారణాలతో ఎన్నికలు జరగలేదు.లి సర్పంచుల పదవీకాలం ముగిసిన పంచాయతీల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యే కాధికారులుగా తహసీల్దార్లు, మండల పరిషత్ అభి వృద్ధి అధికారులు (ఎంపీడీవో), మండల విద్యాశా ఖాధికారులు (ఎంఈవో), పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి విస్తరణాధికారుల(ఈవో)ను నియమిం చేందుకు కలెక్టర్లకు పంచాయతీరాజ్ చట్టం-1994లో సెక్షన్ 143(3) ప్రకారం అధికారాలు కల్పించారు. ఆ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో కలెక్టర్లు నియమించిన మండలస్థాయి అధికారులు శుక్ర, శనివారాల్లో ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# ఘనంగా సామూహిక ఉచిత వివాహాలు

**గుంతకల్లు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** మండలంలోని నాగసముద్రం గ్రామంలో కదిరప్ప స్వామి రథోత్సవం సందర్భంగా శుక్రవారం ఉచిత సామూహిక వివాహాలు కీర్తిశేషులు సింగంశెట్టి పెద్ద వెంకట రాముడు అంజనమ్మ ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సింగంశెట్టి నాగమణి, విశ్వనా థ్ దంపతుల. సింగంశెట్టి బ్రదర్స్ సీతారామయ్య దామోదర్ శ్రీనివాసులు, మునిస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వివాహ కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ అధినేత, టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, డాక్టర్ గ్రంధి నాగ వెంకటేశ్ దంపతులు ఒక జంటకు కళ్యాణ దాతగా వ్యవహరించి స్వయంగా వారు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరు లకు తాళిబొట్టు అందజేసి వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా 15 జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించబడ్డా యి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్ అనంతపురం పార్లమెంటు కన్వీనర్ జిఎన్ఎస్ లలిత్ కుమార్, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ వివాహాలు కార్యక్రమంలో కర్ణాటక నుండి



రెండు జంటలు కడప జిల్లా నుంచి ఒక జంట కర్నూలు జిల్లా నుండి రెండు జంటలు మిగిలిన జంటలు గుంతకల్లు మండలం వజ్రకరూరు, పామిడి మండలాలకు చెందినవారు వివాహాలు నిర్వహించుకున్నారు. ఈ సామూహిక ఉచిత వివాహాలు 2018 నుండి జరుగుతున్న విషయం తమకు తెలిసినదే ఈ పెళ్లి తంతు కార్యక్రమాన్ని మా గ్రామ పురోహితుడు తోటపల్లి తేజేశ్వర శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా మిత్రులు పుల్లయ్య పుల్లగూర రామయ్య శ్రీధర్ రెడ్డి లక్ష్మీనారాయణ. సుంకిరెడ్డి కదిరప్ప స్వామి దేవాలయ అర్చకులు పెద్ద కదిరప్ప స్వామి చిన్న కదిరప్ప జయసింహ మొదలగు గ్రామపెద్దల ఆధ్వర్యంలో మధ్యాహ్నం కలశ ప్రతిష్ట. సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించబడ్డాయి చుట్టు గ్రామాల ప్రజలు భక్తాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే.. చరిత్ర, ప్రాముఖ్యత ఇదే!

**బనగానపల్లె ఎప్రిల్ = 3ప్రజా జ్యోతి ప్రతినిది** క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ తర్వాత అత్యంత పవిత్రమైన, ఆధ్యాత్మిక చింతనకు ప్రాధాన్యత కలిగిన రోజుల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. లోక రక్షకుడిగా భావించే యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాలనే అర్పించిన రోజును గుర్తు చేసుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారు. ఇది క్యాలెండర్లో ఒక తేదీ మాత్రమే కాదు.. ప్రతి విశ్వాసి గుండెలో కరుణ, త్యాగం, క్షమాగుణానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుంది. ఆ శుక్రవారం ప్రపంచం చీకటిగా మారిన వేళ జరిగిన విషాదకర సంఘటనలను గుర్తు చేసుకుంటూ, భక్తితో చేసే ప్రార్థనలు ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక మైలురాయిలాంటి అనుభూతిని కలిగిస్తాయి. ఈ సంవత్సరం, అంటే 2026లో, గుడ్ ఫ్రైడే ఏప్రిల్ 3వ తేదీన వస్తుంది. చంద్రుడి కదలికలు, వసంతకాలంలో సంభవించే విషువత్తు ఆధారంగా ప్రతి సంవత్సరం ఈ తేదీ మారుతూ ఉంటుంది. ఈ రోజును 'గుడ్ ఫ్రైడే' అని ఎందుకు పిలుస్తారో తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది. ఆయన తిరిగి వస్తాడనే నమ్మకంపాత ఆంగ్లంలో 'గుడ్' అంటే 'పవిత్రమైన' లేదా 'దైవికమైన' అని అర్థం. యేసుక్రీస్తు మరణం ద్వారా మానవాళికి విముక్తి లభించిందని, ఆయన తిరిగి వస్తాడని చాలామంది నమ్ముతారు. అందుకే దీనిని పవిత్రమైన శుక్రవారంగా భావిస్తారు. మొదటి శతాబ్దంలో రోమన్ల పాలనలో ఉన్న యూదయ ప్రాంతంలో ఈ చారిత్రక సంఘటన జరిగింది. బైబిల్ ప్రకారం.. రోమన్ గవర్నర్ పొంతి పిలాతు తీర్పు మేరకు యేసుక్రీస్తును గొల్గొథా కొండపై సిలువ వేశారు. ఆ కాలంలోని క్రైస్తవులు దీనిని పండుగగా కాకుండా, ఉపవాసాలతో దుఃఖించే రోజుగా జరుపుకునేవారు. ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ..ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు ఈ రోజును చాలా నిశ్శబ్దంగా, ప్రార్థనలతో గడుపుతారు. చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను గుర్తు చేసుకుంటూ భక్తులు కన్నీళ్లతో ప్రార్థిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండటం, ఆర్భాటాలకు దూరంగా ఉండటం ఒక ఆనవాయితీగా వస్తోంది. నిజానికి గుడ్ ఫ్రైడేతోనే అంతా అయిపోలేదు. ఈ త్యాగం వెనుక మూడు రోజుల తర్వాత ఆదివారం వచ్చే ఈస్టర్ ఉంటుంది. ఇది మరణంపై విజయం సాధించిన రోజుకు సూచనగా నిలుస్తుంది. అందుకే ఈ శుక్రవారం నాటి బాధలో కూడా ఒక ఆశ కనిపిస్తుంది. రోమన్ సామ్రాజ్యం విధించిన మరణ శిక్షను యేసుక్రీస్తు మౌనంగా భరించడం వెనుక ఉన్న కరుణ, సహనం నేటి తరానికి ఆదర్శం కావాలని పెద్దలు




చెబుతుంటారు. క్రైస్తవ మతంలో 'పరిశుద్ధ వారం'లో ఈ రోజు ఒక ముఖ్యమైన ఘట్టం. అనేక దేశాలలో ఈ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తారు.. ప్రజలు తమ ఆధ్యాత్మిక చింతనలో గడపడానికి అవకాశం కల్పిస్తారు. ద్వేషం, కోపం వంటి వాటిని విడిచిపెట్టి అందరినీ క్షమించాలనే గొప్ప సందేశాన్ని ఈ పవిత్ర శుక్రవారం మనకు తెలియజేస్తుంది. యేసు క్రీస్తు చూపిన ప్రేమ, త్యాగం, క్షమాగుణం అనే గొప్ప విలువలను ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. ఆయన బోధనలను ఆచరించడానికి, ఆయన అడుగుజాడల్లో నడవడానికి ఈ రోజు ఒక అవకాశం.

## చింతూరు యస్ ఐ గా సంతోష్ కుమార్



**చింతూరు ఏప్రిల్, 3 ప్రజాజ్యోతి** చింతూరు ఎస్సైగా ఎం సంతోష్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విఆర్ పురం ఎస్సైగా పనిచేసి బదిలీపై చింతూరు కి వచ్చారు . ఇప్పటివరకు చింతూరు ఎస్సైగా పనిచేసిన రమేష్ రంపచోడవరం బదిలీపై వెళ్లారు.

## గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన మాలమహానాడు రాష్ట్ర కార్యధర్శి దస్తగిరి



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** ఈ ప్రపంచానికి శాంతి, సహనం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి లక్షణాలను బోధించడమే కాకుండా ఆచరించి చూపిన ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుందాం...నా దేశ ప్రజలందరికీ క్రైస్తవ సోదరి సోదరీమణులు అందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

## వెలుగులో జరిగిన కోటికి పైగా అవినీతిపై ఉన్నత అధికారులు మౌనం.సీపీఎం

**చింతూరు ఏప్రిల్. 3ప్రజాజ్యోతి** చింతూరు వెలుగు ప్రాజెక్ట్‌లోరు. కోటికి పైగా అవినీతి జరిగినా అధికారులు మౌనం వహిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం సి పి యం పార్టీ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ చింతూరు మండలంలో వెలుగులో కోటికి పైగా అవినీతి జరిగినా అనేక దఫాలుగా గ్రూప్ సభ్యులు ఉన్నతాధికారులకి ఫిర్యాదు చేసిన అధికారులు మౌనం వహిస్తున్నారు. గతంలో ఉన్న వెలుగు అధికారులు ఆధ్వర్యంలో అవినీతి జరిగింది. కోటికి పైగా అవినీతి జరిగింది గ్రూప్ సభ్యులు అమాయకులు బలైపోతున్నారు. కొత్తగా అప్పు తీసుకుందామంటే మీ పేరు మీద లోన్ తీసుకున్నారు. కాబట్టి మీకు కొత్తగా అప్పు రాదని అధికారులు చెబుతున్న దానివలన గ్రూప్ సభ్యులు హార్దిక ఇబ్బందుల్లో తున్నారు. అవినీతి జరిగిందని కంప్లైంట్ పెట్టగా సర్ఫ్ నుండి వచ్చిన కమిటీ కూడా కోటికి పైగా వెలుగులో అవినీతి జరిగిందని రిపోర్టు



ఇచ్చినా కూడా. జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ పి ఓ. మౌనం వహిస్తున్నారు. సమస్య పరిష్కారం చేయకపోతే గ్రూప్ సభ్యులందరికీ కూడా ఐక్యం చేసి పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మోట్టం రాజయ్య. పోడియం లక్ష్మణ్. మాజీ జెడ్పిటిసి ముర్రం రంగమ్మ. పార్టీ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. చింత రాంబాబు. కారం నగేష్. సవలం కన్నయ్య. సోడి దుర్గారావు. తదితరులు పాల్గొన్నారు

## వైస్సార్సీపీ యువజన విభాగం అభివృద్ధికి కృషి చేయండి





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు**

వైస్సార్సీపీ యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసిత్. ఈరోజు పామిడి పట్టణం అనిమిరెడ్డి ఫ్యాక్టరీలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు సమావేశం పామిడి పట్టణ అధ్యక్షుడు పెద్దకల్ల వినోద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిధిలుగా వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజక వర్గం అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్, జిల్లా కార్యదర్శి పామిడి సూరి హాజరై వారు మాట్లాడుతూ..వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ కర్త,మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామి రెడ్డి పార్టీ కార్యకర్తలకు, యువజన విభాగంకు నాయకులు పెద్దపిటా వేసేవిధంగా ప్రోషహం అందిస్తున్నారాని,పార్టీ ఐడి కార్డుల విషయంలో యువజన విభాగం నాయకులు ప్రతి ఒక్కరు ముందుండి ఐడి కార్డులు అప్లై చేసుకోవాలని అదేవిదంగా వైస్సార్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో చేపట్టే కార్యామలకు ముందువుండి. పార్టీ అభివృద్ధికి, యువజన విభాగం అభివృద్ధికి కృషి చేయాలాని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో యువతకు మూడు వేలు రూపాయలు నిరుద్యోగ భృతి,20 లక్షల శాశ్వత ఉద్యోగలు, మహిళాకు ఆడబిడ్డ నిది నెలకు 1500 రూపాయలు ఇచ్చేంతవరకు పోరాటాలు చేయాలనీ తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా వెతిరేక విధానాలకు వెతిరేకంగా పోరాటం చేయాలని,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్షంగా కృషి చేద్దాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ యూత్ వింగ్ గుంతకల్లు పట్టణ,మండల అధ్యక్షులు బోయ మనోజ్ కుమార్, శాంత నాయుడు,కేశవ, ఓబులేసు, పామిడి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు పెద్దకాలువ వినోద్ కుమార్... వైస్ ప్రెసిడెంట్ అనుంపల్లి ఓబులేసు, మహమ్మద్ రఫీ, ఖాధీర్, బాలు,ఉదయ్,సాయి, వెంకీ, బోయ వెంకటేష్, జిలాన్ మొదలగు నాయకులు పాల్గొన్నారు...

## పేద ప్రజల కోసం పనిచే స్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వండి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందు**



గుంతకల్లు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి): పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి పోరాటానికి ఆర్థిక సహాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందు అన్నారు. గుంతకల్లు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక నిధి సేకరణ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోవిందు జండా ఊపి ప్రారంభించి, పట్టణంలోని షాప్ టు షాప్ నిధి సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందు, సిటిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం సమాజంలో దోపిడీ,పీడనలేని వ్యవస్థ అయినా సోషలిజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలను నిర్మిస్తు న్నది. అనుబంధ సంఘాల ద్వారా వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమా లను నడుపుతున్నది. ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్య మాల్లో పాల్గొనాలని ఆకాంక్ష అనేకమందిలో ఉన్నప్పటికిని తమ వృత్తిరీత్యా వ్యక్తిగత పనుల అవసరాల రిత్యా సమయాన్ని కేటాయించలేక పోవచ్చు కానీ కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నటువంటి మహ త్తరమైన రాజకీయ పోరాటం లో ఆర్థికంగా సహకరించి ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మురళీ కృష్ణ, రూరల్ సహాయ కార్యద ర్శి రామాంజనేయులు యాదవ్, సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు దేవేంద్ర,ఈశ్వర య్య, దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఎన్ కొట్టాల శాఖ నాయకులు ఉమర్ భాష ,గడ్డం భాష, ట్రాన్స్పోర్ట్ అమాలి మేస్త్రి గురు స్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## నేడు విలేఖరుల సమావేశం



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** నేడుఅనగా 04-04-2026 వ తేదీ శనివారం ఉదయం 8-00 గంటలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కావున ఎంపిటిసి లు, ఎంపీపీ లు,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు,అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు,సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము.
కాటసాని రామిరెడ్డి

## ఎటపాక పంచాయతీల్లో ప్రారంభమైన 'ప్రత్యేక' పాలన

**గన్నవరం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బోరగా నాగమణి**



**ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల రాజకీయాల్లో ఒక అధ్యాయం ముగియగా, పంచాయతీల్లో అధికార యంత్రాంగ పాలనకు శ్రీకారం చుట్టారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో శుక్రవారం నుంచి ఎటపాక మండలంలోని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండలంలోని కీలకమైన గన్నవరం పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఎటపాక అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎంపీపీ) బోరగా నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రికార్డులను పరిశీలించిన ప్రత్యేక అధికారి, పాలనాపరమైన అంశాలపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పాలకవర్గాల గడువు ముగియడంతో గ్రామాల్లో నిర్ణయాధికారం పూర్తిగా అధికారుల చేతుల్లోకి వెళ్లింది. గ్రామ సభల నిర్వహణ, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల మంజూరు వంటి కీలక అంశాలు ఇకపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కొనసాగనున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా చేరవేయడమే లక్ష్యంగా యంత్రాంగం సన్నద్ధమైంది. అధికారుల పాలనతో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగం అందుకుంటాయనే ఆశ గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, ఎంపీటీసీ కంటే రాజు, మాజీ సర్పంచ్ గడ్డం భద్రమ్మ, పంచాయతీ కార్యదర్శి సురేష్, కృష్ణవరం కార్యదర్శి మడకం విజయ, వెల్ఫేర్ అసిస్టెంట్ జయ, మహిళా పోలీస్ పి. లక్ష్మి, సానిటరీ వర్కర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా



**గుంతకల్లు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** గుంత కల్లు పట్టణంలోని ఏబి ఫంక్షన్ హాల్‌లో ఎస్ఐ శ్రీనివాసులు కుమారు డు వివాహానికి గుంత కల్లు మాజీ ఎమ్మెల్యే కొట్రికే మధు సూదన్ హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించారు.

## బిసి.మనోహర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి బోధనం బాల నాగన్న



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె శాసనసభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బి.సి.జనార్ధనరెడ్డి బి.సి.ఇందిరమ్మ గారి ముద్దుల కుమారుడు హైదరాబాద్ మహానగ రంలోని జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, యువకిశోరం బిసి మనోహర్ రెడ్డి అన్న గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలుమీరు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మీకు ఆ దేవదేవుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని మీరు భవిష్యత్తులో ప్రజలు మెచ్చిన జననేతగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## చేనేతలకు కూటమి ప్రభుత్వం టెక్స్టైల్ పార్క్ తో ఉపాధి అవకాశాలు

**– మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**


**విలీనం పేరును వాడుకొని రాజకీయాలు చేస్తున్నారు..**



**నందవరం ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి ):** లోక్ సభ లో అమరావతి కి చట్టబద్ధత బిల్లుకు ఆమోదించడం హర్షించదగ్గ విషయమని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు అన్నారు. ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో వారి స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆప్కోలో వైడబ్ల్యూసిఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని పేర్కొన్నారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని, అలాగే వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు అప్పటినుంచి ఇప్పటివరకు అండగా ఉన్నారంటే అది ఒక్క బివి కుటుంబం తప్ప మరెవరు లేరన్నారు. మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక గారు ఆప్కో సొసైటీ విలీనం అని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఎక్కడ అనడం గానీ కలపడం గాని మీకు తెలుసా? మీరు రుజువు చేస్తే ఎమ్మెల్యే బీవి జయ నాగేశ్వర్ రెడ్డి గారు శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటానని మీకు సవాల్ విసిరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ధర్మపురం గోపాల్, లచ్చప్ప, తిమ్మరాజు షేక్షావలి చేనేతలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాకలో సర్పంచ్‌కి ఘన వీడ్కోలు

**ఐదేళ్ల సేవలకు గ్రామస్తుల కృతజ్ఞతాభివందనం**



**ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామ పంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా సేవలందించిన సర్పంచ్ కొర్స భద్రమ్మ మరియు వార్డు సభ్యులకు గ్రామస్తులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో వార్డు సభ్యుడు పుట్టి రమేష్ బాబు మాట్లాడుతూ, సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గ్రామంలో రోడ్ల నిర్మాణం, త్రాగునీటి సదు పాయం, స్ట్రీట్‌లైట్లు ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ స్తులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి పాలకవర్గాన్ని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొర్స భద్రమ్మ, వార్డు సభ్యులు పుట్టి రమేష్ బాబు, ముదిగొండ సునీత, వుకే వెంకటలక్ష్మి, మానికల వీరస్వామి, గ్రామస్తులు ఏలూరి వెంకన్న, బొల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ గ్రామ ప్రొఫైల్ పూర్తి చేయాలి కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రెవిన్యూ గ్రామాలకు సంబంధించి సమగ్ర ప్రొఫైల్ తయారు చేసి, ప్రజలకు పారదర్శక సమాచారం అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశించారు.శుక్రవారం భట్టిప్రోలు మండలం గోరిగపూడి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, గ్రామ భూముల వివరాలను పూర్తిగా మ్యాప్ చేయాలని వీఆర్వోకు సూచించారు. ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు, బర్రెల గ్రౌండ్ వంటి అన్ని విభాగాల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. గ్రామంలో మొత్తం 761 పట్టాదారు పాస్‌బుక్స్ ఉండగా, వాటిలో 535 రీసర్వే పూర్తయి ముద్రణ జరగిందని, మిగిలినవి త్వరలో పూర్తి చేయాలని సూచించారు. సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించిన కలెక్టర్, బయోమెట్రిక్ హాజరు నమోదు చేయని సిబ్బందిపై సోకాస్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై కూడా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించిన కలెక్టర్, రీసర్వే కారణంగా భూమి తగ్గిందన్న ఫిర్యాదుపై రైతు భూమిని పరిశీలించి, మళ్లీ సర్వే చేయాలని సర్వేయర్‌ను ఆదేశించారు.

## వడ్డీలపేట రామాలయం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న "కంబాల"

**అన్నసమారాధన కార్యక్రమానికి 1,40,000 రూపాయలు విరాళం**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 03::** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ గ్రామంలోని వడ్డీల పేటలోని రామాలయం విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఆలయం వద్ద నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామ సేన అధ్యక్షులు, భారతీయ జనతా నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆలయం వరకు తీన్మార్ డప్పులతో, పూలు జల్లుతూ ర్యాలీగా తరలించారు. మహిళలు హారతులు పట్టి, పూల మాలలతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు.ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు గారు 1,40,000 రూపాయలు విరాళం ప్రకటించారు.గతంలో ఆలయంలో సీతారాములు, లక్ష్మణ్ హనుమాన్ విగ్రహాలకు 1,60,000 రూపాయలు, ఆలయాన్ని రంగులు వేయించడానికి 2 లక్షలు రూపాయలు విరాళం అందించారు.తీన్మార్ డప్పుల సభ్యులకు 15 మందికి 500 రూపాయలు చొప్పున 7,500 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరిలో విషాదం

**బుసినే మారెప్పకు ఎమ్మెల్యే నివాళులు**



**హోళగుంద,ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి న్యూస్:–** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సోదరుడు బుసినే మారెప్ప అనారోగ్యంతో కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అక్కడికి చేరుకుని మారెప్ప భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మరణించిన వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి స్వయంగా పాడె మోసి తన అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు బుసినే వెంకటేష్ తనయుడు, రాష్ట్ర యువజన విభాగం సెక్రటరీ యువనేత బుసినే చంద్రశేఖర్ కూడా పాల్గొని కుటుంబ సభ్యులకు సాంత్వన తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు పాల్గొని మారెప్పకు తుదివిదాయ పలికారు.గ్రామంలో ఈ ఘటన విషాద వాతావరణాన్ని నెలకొల్పింది.

## ఆళ్లగడ్డకు పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ కేంద్రాలు




**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 3ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి)**ఆళ్లగడ్డలో మొట్ట మొదటి సారిగా పాలీసెట్ ఎంట్రెన్స్ కు పరీక్షా కేంద్రాలను ఇవ్వడం జరిగినది దానికి సంబంధించిన పోస్టర్ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరీ అయినటువంటి శ్రీ రామ్మోహన్ . గారిని ప్రసాద్ గారిని ఆళ్లగడ్డ పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షల కోఆర్డినేటర్ రాజేష్ గారు రాయలసీమ డిఫెన్స్ కోచింగ్ సెంటర్ సూపర్వైజర్ శ్రీనివాసులు ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో కలిసి వాల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో మొట్టమొదటిసారిగా పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం ఆళ్లగడ్డ చుట్టుపక్కన ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మంచి అవకాశం అని వారు అన్నారు ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీ భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ చుట్టుపక్కల ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఆళ్లగడ్డలోని పాలిటెక్నికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ను నిర్వహించాలి అని పట్టుదలతో బోర్డ్ ఆఫ్ పాలిటెక్నికల్ ఎంట్రెన్స్ వారితో మాట్లాడి ఆళ్లగడ్డకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కేంద్రాలను తీసుకురావడం మనం ఎంతో హర్షించదగ్గ విషయమని ప్రసాద్ గారు తెలిపారు పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షల ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ రాజేష్ గారు మాట్లాడుతూ ఎంట్రన్స్ కు అప్లై చేసుకొనుటకు ఏప్రిల్ 9వ తేదీ వరకు గడువు పొడిగించారు అని ఇంకా 10వ తరగతి పరీక్షలు రాసినటువంటి విద్యార్థినీ విద్యార్థులు అప్లై చేసుకోగలరని రాజేష్ తెలిపారు

## అల్తాఫ్ హుస్సేన్ ను పరామర్శించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె పట్టణానికి చెందిన టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ఫోటో స్టూడియో అల్తాఫ్ హుస్సేన్ ను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పరామర్శించారు. గురువారం బనగానపల్లె పట్టణంలో అల్తాఫ్ హుస్సేన్ మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బిసి రాజారెడ్డి శుక్రవారం ఉదయం అల్తాఫ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు ప్రమాద ఘటన గురించి అడిగి తెలుసుకున్నారు

## రైతుల-మహిళల ఆత్మీయ కలయికలో మహానీయులు జయంతి వేడుకలు ఘనంగా ఏప్రిల్ 5, 11, 14 తేదీల్లో మహానీయుల జయంతి వేడుకలు నిర్వహణకు పిలుపు

**మహిళల భాగస్వామ్యంతో మహానీయుల జయంతి వేడుకలు జరుపుకుందాం -- నాయకులు**

**సామాజిక వర్గాల ఐక్యతకు జయంతి వేడుకలు వేదిక కావాలి**



**ఏప్రిల్ 3 జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి న్యూస్)** జమ్మలమడుగు గడ్డపై మాల-మాదిగల ఆత్మీయ కలయికతో మహనీయుల జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు నిర్ణయించారు.శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఈ నెల 5, 11, మరియు 14వ తేదీలలో వరుసగా వేడుకలు జరగనున్నాయని వారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబూ జగ్జీవన్ రామ్, మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని,గతంలో ఎన్నడూ లేని విధంగా, కనివిని ఎరుగని రీతిలో ఈ వేడుకలను నిర్వహించి, ఆ మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని వారు అన్నారు.మాల, మాదిగ సామాజిక వర్గాల ఐక్యతను చాటుతూ ఈ ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. మహనీయుల స్ఫూర్తితో దళితులంతా ఏకతాటిపైకి వచ్చి, వారి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సంకల్పించారు."మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత. ఈ జయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి."అని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## వదూ వరులను ఆశీర్వదించిన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గం అవుకు గ్రామానికి చెందిన శ్రీ ముడియాల జయచంద్రారెడ్డి గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (3-4-2026) ప్రొద్దుటూరు పట్టణంలోని డా. వై వి ఆర్ విజయ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న ఆయన సోదరుడు శ్రీ ముడియాల క్రిష్ణారెడ్డి జ. గారి కుమార్తె దివ్యతేజ రెడ్డి - సందీప్ కుమార్ రెడ్డి గార్ల వివాహానికి హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

## ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**ఐదు కోట్ల ఆంధ్రుల రాష్ట్ర ప్రజల కల అమరావతి రాజధాని**

**వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి రాజధానిపై మూడుముక్కలాట**

**గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**కుప్పం పరిశీలకులు**



**రాయచోటి ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి** నా రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా చెప్పుకునే రోజు అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 28, 000 మంది రైతులు 34 000ఎకరాలు అమరావతి రాజధాని కొరకు స్వచ్ఛందంగా వచ్చి ఒక్క పైసా కూడా తీసుకోకుండా ఉచితంగా చంద్రబాబు నాయుడు గారిపై నమ్మకంతో ఇవ్వడం జరిగిందని తెలిపారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో అక్కసుతో రైతులను నానా రకాలుగా బాధించి హింసించి వారిపై అక్రమ కేసులు బనాయించడం జరిగిందని చెప్పారు అమరావతి రాజధాని బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినందుకు రాష్ట్ర ప్రజలందరూ ఒక పండుగలా చేసుకుంటున్నారని తెలిపారు చంద్రబాబు నాయుడు ఒక్కరే రాష్ట్రానికి మేలు చేస్తారని ఆయన వల్లే రాష్ట్రం పేరు చరిత్ర పుటలలో నిలిచిపోతుందని తెలిపారు గత వైసిపి పాలనలో మూడు రాజధానుల బిల్లు ఆమోదించాలని అప్పటి శాసనమండలి చైర్మన్ షరీఫ్ గారిపై వైసీపీ నాయకులు తీవ్ర ఒత్తిడి తెచ్చి చెప్పరాని దుర్భాష పదజాలలతో వాడినా కూడా చెక్కుచెదరక ఆయన ఎంతో ఆత్మస్థైర్యముతో వైసిపి నాయకులు అప్పటి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రం భ్రష్టు పడుతుందని మూడు రాజధాని వల్ల రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అప్పట్లో షరీఫ్ గారు బిల్లును ఆమోదించలేదు ఈరోజు ఆయనకు కూడా ప్రజలు దీవెనలు అందిస్తున్నారని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితోనే సాధ్యమైందని తెలిపారు దీనిపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించిన నారా లోకేష్ బాబు గారికికూడా అందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తారని తెలిపారు.

# అమరావతి రాజధాని నిర్ణయానికి పార్లమెంట్ ఆమోదం
# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సంబరాలు




**రాయచోటి, ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించే అంశానికి లోక్‌సభ, రాజ్యసభలలో ఆమోదం లభించిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో హర్షాతిరేకం ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు మిఠాయిలు పంచుకుని, ఒకరినొకరు అభినందించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని అభివృద్ధి రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కీలక నిర్ణయం అమరావతిని ఆధునిక రాజధానిగా అభివృద్ధి చేయడం ద్వారా పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఐటీ రంగం విస్తరించి, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తుందని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలాజీ మాట్లాడుతూ "అమరావతి రాజధాని అభివృద్ధి రాష్ట్రానికి ఒక మైలురాయి. ఈ నిర్ణయం వల్ల విద్యార్థులకు, యువతకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి గారికి మా కళాశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి పి. శుభహాన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, విభాగాధిపతి పీ.శ్రావణ్, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ యన్.నాగేంద్ర, మేనేజ్మెంట్ విభాగ అధిపతి మరియు ట్రైనింగ్ అండ్ ప్రెస్ మీట్ అధికారి డాక్టర్ కే. ఇంతియాజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ నరేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమావేశం



**బనగానపల్లె (నంద్యాల)ఎప్రిల్ 3 ప్రజా జ్యోతి ప్రతినిది** నంద్యాల నియోజకవర్గం ప్రజా ప్రతినిదులుఆత్మీయులు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ముగియనున్న స్థానిక సంస్థల పదవీకాలం – నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధుల ఆత్మీయ కలయిక ప్రాధాన్యతను సంతరించుకున్నది. నంద్యాల నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం రేపటితో ముగియనున్న నేపథ్యంలో, నంద్యాల మరియు గోస్పాడు మండలాలకు చెందిన ఎంపీపీలు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు మరియు ఎంపీటీసీలతో ఈరోజు నగరంలోని స్థానిక అన్నపూర్ణ హోటల్ నందు భారీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మరియు మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. వైసీపే నాయకత్వంలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీ అత్యధిక మెజారిటీతో మళ్ళీ అధికారాన్ని చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి,ఎంపీపీలు: శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు: రామసుబ్బారెడ్డి. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు: పురుషోత్తం రెడ్డి, మహేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్,వైసీపీ జిల్లా కార్యదర్శి శివనాగిరెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు: బసవేశ్వరరెడ్డి, వైసీపీ నేత: ప్రహ్లాదరెడ్డి, సర్పంచులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# విలీనం పేరును వాడుకొని రాజకీయాలు చేస్తున్నారు

**అభివృద్ధిలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులు బీవీ కుటుంబం-**
**మాచాని సోమనాథ్ కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారుబి**
**– అన్ని వర్గాల మద్దతుతోనే బివి కుటుంబం 30 ఏళ్ల నుంచి రాజకీయం చేస్తున్నారు**
**– టీడీపీ చేనేత నాయకులు**



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి ):** ఆప్కోలో వైడబ్ల్యూసి ఎస్ సొసైటీని విలీనం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, కేవలం చేనేతలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ కోసమే అని టీడీపీ రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామర్తి మిన్నప్ప, టీడీపీ చేనేత నాయకులు మాచాని శివశంకర్, మాచాని మహేష్, దామా నరసింహులు, బండా నర్సప్పలు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఎమ్మిగనూరు చేనేతల సమస్యల గురించి, సొసైటీ గురించి అడిగారని తెలిపారు. ప్రస్తుతం సొసైటీ పరిస్థితి గురించి సీఎం దృష్టికి తీసుకెళ్లారన్నారు. ప్రభుత్వం దృష్టి సారించి మార్కెటింగ్ కొరకు చర్యలు చేపట్టిందన్నారు. వందల్లో ఉండే సొసైటీ డిపోలు కేవలం 16 కు చేరుకోవడంతో అమ్మడానికి వీలు ఉండకపోవడంతో ఆప్కో ద్వారా అమ్మకాలకు సులభం ఉంటుందని చెప్పారు. వైసీపీతో కొంతమంది జత కట్టి విలీనం పేరును వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి బివి మోహన్ రెడ్డి చేనేతలపై గౌరవంతో మున్సిపల్ చైర్మన్ ఇవ్వడంతో ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతుందన్నారు. ఎవరి సొంత ఆస్తులు కాదు ఊరి మంచి శ్రేయస్సు గురించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆలోచిస్తున్నారని, అభివృద్ధిలో ఆయన ముందు వరుసలో ఉన్నారని తెలిపారు. అభివృద్ధి విషయంలో పద్మశ్రీ మాచాని సోమప్ప వారసులు గా బీవీ కుటుంబమని వేరే రకంగా ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. ఏ విషయ మైనా మొదట చేనేతలను సంప్రదించిన తర్వాతే ముందుకు పోతారని తెలిపారు. జౌళిశాఖకు సొసైటీ అధికారులు 16 అవుట్ లెట్లలో తమ ఉత్పత్తులు సరిపోవడం లేదని వేరే సొసైటీల నుండి కొనుగోలు చేసేందుకు వీలు కల్పించాలని లేఖ రాశారు. ఇతర సొసైటీల నుండి కాకుండా ఆప్కో సంస్థ ద్వారా పరస్పర సహకారంతో వ్యాపారం చేసుకుంటే లాభాలు ఉంటుంద తెలిపారు. ఆప్కో ద్వారా మార్కెటింగ్ మంచిగా ఉంటుందని సర్వసభ్య సమావేశానికి తీసుకొచ్చారు తప్ప ఎవరు కూడా ఈ నిర్ణయం తీసుకోలేదన్నారు. మాచాని సోమనాథ్ చేనేత దూరం అవుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి పార్టీలో ఉన్నామంటూ చెప్పుకునే మీరు అందరి సరిగా ధర్నాకు కూర్చున్నారన్నారు. సోమనాథ కాలక్షేప రాజకీయ మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. సొసైటీలో మీ తండ్రి వచ్చిన తర్వాత సభ్యుల సంఖ్య తగ్గిందన్నారు. మీ దయ వల్ల బీవీ. మోహన్ రెడ్డి ఎమ్మెల్యే, మంత్రి కాలేదని, ఎమ్మిగనూరులో ఉన్న అన్ని వర్గాల మద్దతుతో 30 ఏళ్ల రాజకీయం చేశారని గుర్తు చేశారు. 1972–74లో మాచాని శివన్న రాయ ఫాబ్రిక్స్ పేరుతో విక్రయ సంఘం ద్వారా అమ్మకాలు జరిపారని, అప్పటిలోనే ఆప్కో చైర్మన్ గా కొనసాగారని గుర్తు చేశారు. పెద్దలు తీసుకున్న చర్య ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తీసుకున్నారని తెలిపారు. విలీనం పేరుతో ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చేనేతలకు న్యాయం జరగాలంటే ఒక్క టీడీపీ, ఎమ్మెల్యే బీవీతోనే సాధ్యం అవుతుందన్నారు. గతంలో ఎమ్మిగనూరుకు వచ్చిన టెక్స్ టైల్ పార్క్ కడపకు తరలిస్తుంటే మీరు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ చేనేత నాయకులు కామర్తి మహేష్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిని మార్చటం ఇక ఎవరి తరం కాదు

**: ఏవి సుబ్బారెడ్డి**



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి )** ఇకపై రాజధానిని మార్చటం ఎవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టీడీపీ నాయకులు ఏవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ప్లాజా ఆవరణంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న పార్లమెంటులో బిల్ ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.దాదాపు ఏడు సంవత్సరాలుగా మన రాష్ట్రనికి రాజధాని లేకుండా ఉండటం ఆవేదన కలిగించిందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, లోకేష్ బాబు గారి చొరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరు మార్చలేని విధంగా పార్లమెంటులో బిల్లును ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి గారికి ఉప ముఖ్యమంత్రికి మంత్రి లోకేష్ బాబుకు,ప్రధాని మోదీ గారికి, కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా గారికి ఏవీ సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీ నాయకులను మరియు జనసేన పార్టీ నాయకులను కలుపుకొని వెళతానని ఏవి స్పష్టం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది సూర్య నారాయణరెడ్డి ది నంద్యాల కమ్యూనికేషన్ కేబుల్ ఛానల్ మేనేజర్ ధనుంజయ రెడ్డి, టిడిపి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఏవీ అభిమానులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల వరకు స్పెషల్ ఆఫీసర్ చేతుల్లో నందిగామ పాలన

**ప్రత్యేక అధికారిగా ఎంఈఓ రాజులు బాధ్యతల స్వీకారం**
**పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**



**ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని నందిగామ గ్రామ పంచాయతీ పాలన శుక్రవారం నుంచి ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలోకి వెళ్లింది. ప్రస్తుత సర్పంచ్ పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియడంతో, తదుపరి ఎన్నికలు జరిగే వరకు ప్రభుత్వం నిబంధనల మేరకు పరిపాలన బాధ్యతలను అధికారులకు అప్పగించింది. మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) సరియం రాజులు నందిగామ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సచివాలయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాధ్యత పత్రాలపై సంతకం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. నూతన స్పెషల్ ఆఫీసర్ సరియం రాజులును వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ బేబీ ,సీనియర్ తెలుగుదేశం నాయకుడు పెనుబల్లి సాయి బాబు, మాజీ సర్పంచ్ ధర్మపులుసు సూర్యం,గొడపర్తి నాగయ్య, గ్రామ సచివాలయ కార్యదర్శి సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు గ్రామ అభివృద్ధి పనులు ఆగిపోకుండా చూసుకోవాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందరూ సమిష్టిగా సహకరించాలని సూచించారు. ప్రత్యేక అధికారి నాయకత్వంలో గ్రామానికి మెరుగైన సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ సరియం రాజులు మాట్లాడుతూ, నిబంధనల మేరకు పారదర్శకంగా పాలన అందిస్తూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**నందవరం ఏప్రిల్ 03:(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక టీవీఎం చర్చిలో భక్తి భావం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.యేసుక్రీస్తు శిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై యేసుక్రీస్తు త్యాగాన్ని జ్ఞాపకం చేసుకున్నారు.పాస్టర్ జాన్ మోజేష్ బోధనలు అందిస్తూ ప్రేమ,క్షమ,త్యాగం వంటి విలువలను అనుసరించాలని సందేశం ఇచ్చారు.భక్తులకు శాంతి, సమాధానం కలగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రార్థనలు చేశారు.గుడ్ ఫ్రైడే మనకు ప్రేమ,త్యాగం,క్షమాపణల విలువలను తెలియజేస్తుందని అన్నారు.సమాజంలో శాంతి,సౌహార్దత నెలకొనాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ పరస్పరం సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం చర్చికి వచ్చిన భక్తులకు రైస్ మిల్ నారాయణరెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముగతి భార్గవ్ యాదవ్,కదిరి కోట ఆదెన్న,ఆనంద్ చైతన్య,చర్చి సంఘపెద్దలు,సభ్యులు, యువకులు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలవనం పనులు వేగంగా పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్**



**బాపట్ల ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పిల్లలు ఆదివారం, సెలవు రోజులలో ఆనందంగా ఆడుకునేలా బాలవనం పార్క్‌ను త్వరగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం బాపట్ల మున్సిపల్ పరిధిలోని ప్యాడిసన్ పేటలో గుంటూరు రోడ్డులోని ఫ్లైఓవర్ కింద నిర్మిస్తున్న బాలవనాన్ని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులు, యువత ఆహ్లాదకర వాతావరణంలో సమయం గడపగలిగేలా పార్క్‌ను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. చిన్నారుల కోసం వివిధ ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని, వంతెన గోడలపై సాంస్కృతిక అంశాలు, భౌగోళిక చిత్రాలు రూపొందించి విజ్ఞానాన్ని పెంపొందించేలా చేయాలని అన్నారు.పిల్లలతో వచ్చే పెద్దలకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు, పట్టణ ప్రజలకు ఆకర్షణీయంగా ఉండేలా పూల మొక్కలు పెంచాలని సూచించారు. పనులను వేగవంతం చేసి త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ఏసి ఫంక్షన్ హాల్ నందు ఎస్ఐ శ్రీనివాసులు కుమారుడి వివాహ వేడుకకు మాజీ మున్సిపల్ చైర్మన్ రామలిం గప్ప మరియు శమాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప కుమారు డు వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**– జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడు కు యుటిఎఫ్ జిల్లా శాఖ వినతి.**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులకు తగు రక్షణ కల్పించడంతోపాటు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు కలెక్టర్ కార్యాలయ జిల్లా రెవిన్యూ అధికారి మల్లికార్జునుడుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడుకు యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులలో 50 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. మహిళా ఉపాధ్యాయులకు వారు పనిచేసే పాఠశాలల్లో అనేకచోట్ల కనీస సౌకర్యాలు కూడా లేవని, కొన్నిచోట్ల లైంగిక వేధింపులు, భద్రతా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవల కాలంలో మహిళా ఉపాధ్యాయులపై అఘాయిత్యాలు చోటు చేసుకున్న సంఘటన సైతం ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయుల పట్ల లైంగిక వేధింపులకు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అందుకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సెలవులు వినియోగించు కోవడంలో కూడా మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదని, ఒకపక్క కుటుంబ బాధ్యతలు, మరో ప్రక్క విధి నిర్వహణ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ శ్రమించి పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయుల సంక్షేమానికి, రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేక స్టాఫ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక టాయిలెట్స్, వాష్ రూమ్స్ నిర్మించాలని పేర్కొన్నారు. ఎమ్మార్సీల నుండి పుస్తకాలు, ప్రశ్నా పత్రాలు తీసుకురావడం, రైస్ ఇండెంట్ ఇవ్వడం లాంటి పనుల నుండి మినహాయింపు కల్పించాలన్నారు. మహిళా టీచర్ల భద్రత నిమిత్తం ఒక ప్రొటెక్షన్ సెల్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలలో స్ట్రెస్ మేనేజ్మెంట్ కౌన్సిలర్ ను ఏర్పాటు చేయాలని, పిల్లల అనారోగ్యం, చదువుల నిమిత్తం మాత్రమే కాకుండా పెళ్లి అయిన బిడ్డలకు తీవ్ర అనారోగ్యం, శస్త్ర చికిత్స మరియు డెలివరీ సమయాలలో కూడా వినియోగించు కునే విధంగా చైల్డ్ కేర్ లీవ్ లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు, అత్తమామల సంరక్షణకు సంవత్సరానికి 10 రోజులు పేరెంట్ కేర్ లీవ్ మంజూరు చేయాలని, జిల్లాస్థాయిలో ఉచిత న్యాయ సలహా కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. యుటిఎఫ్ వినతి పై జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులకు రక్షణ కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, జె.సుబ్బారెడ్డి, డి.సుబ్బారావు, వీరనారాయణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి మహిళ నాయకురాళ్ళు మేరీ ప్రసన్న, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి అమరావతి చిరునామా..!: రత్నరాజు

**అమరావతి ఏకైక రాజధానిగా పార్లమెంట్ చారిత్రాత్మక ముద్ర..!**

**చంద్రబాబు దర్శనీయతకు దక్కిన గౌరవం**

**నాడు వైసిపి మూడు రాజధానుల పేరిట వినాశనం.. నేడు కూటమి ప్రభుత్వం చట్టబద్ధతతో శాసనం**

**ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్రిమూర్తుల ఐక్యత ఫలితమే అమరావతి రాజధాని**

**పోడూరు, ( ప్రజాజ్యోతి ), – ఏప్రిల్ –03 :**రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్ర భవిష్యత్తుకు, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి అమరావతి ఒక మహోన్నత చిరునామాగా నిలుస్తుంది అని చిన్నూరు టిడిపి నాయకులు అన్నారు. జిన్నూరులో పలువురు నాయకులు మాట్లాడుతూ నేడు పార్లమెంట్ ఉభయ సభల సాక్షిగా అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధం చేయడం చారిత్రాత్మకమైన ఘట్టంఅని ఆమె హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రం విడిపోయిన క్లిష్ట సమయంలో రాజధాని లేని లోటును పూడ్చేందుకు, ప్రపంచస్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేశారని ఆమె కొనియాడారు. ప్రత్యేకించి రాజధాని విషయంలో ఆయన శ్రమ సూర్య చంద్రులు ఉన్నంతకాలం నిలిచి ఉంటుందని అన్నారు. ప్రపంచంలోనే అరుదుగా 33 వేల ఎకరాల భూమిని రైతుల నుండి స్వచ్ఛందంగా సేకరించి, వినూత్న అభివృద్ధి నమూనాలను రూపొందించిన ఆయన మేధస్సుకు, పట్టు దలకు నేడు పార్లమెంట్ వేదికగా దక్కిన గుర్తింపు సరైన సత్కారం. ఈ విజయంలో చంద్రబాబుకి అడుగడుగునా అండగా నిలిచిన




ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి, మరియు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పక్షాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నంరాజు, నీటి సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ పీతల శ్రీనివాస్ గ్రామ మాజీ ఉపసర్పంచులు గుబ్బల శ్రీరామ్ యలకల శ్రీనివాస్, రావూరి అప్పారావు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెప్పల శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షుడు పెనుమత్స కాశీ విశ్వనాథరాజు, టిడిపి పోడూరు మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ సునీత సేవలకు గ్రామం సెల్యూట్

## నెల్లిపాక పంచాయతీ వార్డ్ సభ్యురాలికి ఘన వీడ్కోలు



**ఎటపాక, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక పంచాయతీలో గత ఐదు సంవత్సరాలుగా సేవలందించిన సర్పంచ్ కొర్స భద్రమ్మతో పాటు వార్డ్ సభ్యులకు శుక్రవారం గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యురాలు ముదిగొండ సునీత చేసిన సేవలను గ్రామస్థులు ప్రత్యేకంగా కొనియాడారు. పాలకవర్గం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామంలో రోడ్ల అభివృద్ధి, త్రాగునీటి సదుపాయం, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎప్పుడూ అండగా నిలిచిన నాయకురాలిగా సునీతను ప్రశంసించారు.గ్రామంలో అవసరమైన వారికి మట్టి సరఫరా చేయడం, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి సహాయం చేయడం ఆమె ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగోలేని సమయంలో కూడా వెంటనే స్పందించి వైద్య సహాయం అందేలా చూసి అండగా నిలిచారని గ్రామస్తులు గుర్తుచేశారు. గోదావరి వరదల సమయంలో బాధిత కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో పాలకవర్గాన్ని సత్కరించి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్స భద్రమ్మ, వార్డ్ సభ్యులు ముదిగొండ సునీత, పుట్టి రమేష్ బాబు, వుకే వెంకటలక్ష్మి, మానికల వీరస్వామి, గ్రామస్తులు ఏలూరి వెంకన్న, బొల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్సలకు ఎమ్మెల్యే ఏలూరి అండ



**పర్చూరు ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పేదల ఆరోగ్య సమస్యలపై తక్షణ స్పందన చూపుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఐదుగురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి (ఎల్ఓసీ) ద్వారా సుమారు రూ.7.20 లక్షల ఆర్థిక సహాయం ఒక్కరోజులోనే మంజూరు చేయించారు.చింతగుంపలి గ్రామానికి చెందిన చెల్లా నాగేశ్వరరావు పక్షవాతం కారణంగా శస్త్రచికిత్స అవసరమవడంతో, టీడీపీ నాయకుడు యార్లగడ్డ సత్యనారాయణ సమాచారంతో రూ.1,99,782 మంజూరైంది.నూతలపాడు గ్రామానికి చెందిన నూతలపాటి తిరుపతయ్య కాలి గాయం ఇన్ఫెక్షన్‌గా మారి చికిత్స పొందుతుండగా, పిఎసిఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్ ద్వారా తెలిసి రూ.1,62,699 అందించారు.మార్టూరు గడ్డం బజార్‌కు చెందిన షేక్ ఖాదర్ భీ శస్త్రచికిత్స కోసం షేక్ రజాక్ విజ్ఞప్తి మేరకు రూ.99,157 ఎల్ఓసీ మంజూరైంది. ఏటిమొగ గ్రామానికి చెందిన ప్రళయకావేరి తిరుపతి రోడ్డు ప్రమాదంలో గాయపడగా రూ.1,80,916, తాటిపర్తివారిపాలెంకు చెందిన బత్తుల గోవిందమ్మ వెన్నునరాల సమస్యతో బాధపడుతుండగా రూ.77,754 సహాయం అందించారు.తక్షణ సహాయం అందడంతో బాధిత కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో వేగంగా స్పందించడం కొనసాగిస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాధితులు తదితరులు పాల్గొన్నారు

## డిల్లీలో కేంద్ర రోడ్లు రవాణా మరియుహైవే శాఖ సెక్రెటరి వి.ఉమాశంకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** నేడు ఢిల్లీలో కేంద్ర రోడ్లు, రవాణా మరియు హైవే శాఖ సెక్రెటరీ వి. ఉమాశంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆర్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం టి కృష్ణబాబు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సెక్రటరీతో చర్చించిన మంత్రి బనగానపల్లి పట్టణంలో 2 లేన్ల రహదారిని రూ. 60 కోట్లతో 4 లేన్లగా మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని కోరిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి జాతీయ రహదారుల అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని కోరిన మంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ఒక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి జాతీయ రహదారుల పనుల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపిన మంత్రి నూతన ప్రతిపాదనలకు అనుమతులు, పెండింగ్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన సెక్రటరీ

## భానుడి ప్రతాపానికి బలి అవుతున్న ప్రయాణికులు



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె లోని పాత బస్టాండు లో ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షించి భానుడి ప్రతాపానికి అతలాకుతలం అయిపోతున్నారు. ఈ ఎండలకు బస్సు కోసం నిలబడి బస్టాప్ నందు నిలువ నీడ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో చాలా మంది ప్రజలు పెళ్లిళ్లు మరియు శుభాకార్యక్రమాల కు వెళుతుంటారు వారికి బస్టాప్ నందు కనీసం నిలువ నీడ కూడా లేకుండా పోయింది. అధికారులు ఇప్పటి కైనా స్పందించి బస్టాప్ నందు నీడను ఏర్పాటు చేయాలని ప్రజలు వృద్ధులు కోరుకుంటూన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు.

## క్రిష్టిపాడు



**దొర్నిపాడు. ప్రజా జ్యోతి మార్చి 03.(టి అఖిల్ రిపోర్టర్ )**గుడ్ ఫ్రైడే క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసకులకి ప్రాథమికంగా ఒక సెలవు దినం. ఈ సెలవు దినం పవిత్ర వారం సమయశీలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఆచరించబడుతుంది, దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుంది, క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం దాదాపుగా శుక్రవారమే జరిగింది. రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం క్రిస్తు.శ. 33 గా అంచనా వేయబడుతుంది. ఈ పండుగను క్రైస్తవులు ఉపవాసం తో క్రీస్తును ఆరాధించి ఘనంగా వేడుకలు చేసుకుంటారు. వాక్యోపదేశకులు. స్వర్ణ ప్రభాకర్ మరియు గురులమ్మ గారు. సంఘ పెద్దలు క్రైస్తవులు పాల్గొన్నారు

## కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న ఎమ్మెల్యే ఎంజీఆర్



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :–**యం. నరేష్. పాతపట్నం ఇకపై నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరిస్తా అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వారి కార్యాలయం నందు కార్యకర్తే అధినేత సమావేశం కార్యకర్తలతో కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెట్టింది.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందన్నారు.ఈ మేరకు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని, వారి యొక్క సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని అన్నారు.ఇటీవలే జరిగిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అన్నారు.ఈ సమావేశంలో మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎక్సైజ్ సిఐ సీతారామిరెడ్డి ఎస్ఐ కొండారెడ్డి

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్ ఎస్సీ హాస్టల్ వద్ద శుక్రవారం నాడు శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో వేసవి తాపాన్ని తీర్చేందుకు ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ఎక్సైజ్ శాఖ సీఐ సీతారామిరెడ్డి, బద్వేల్ అర్బన్ ఎస్సై కొండారెడ్డి, డాక్టర్ వాసుదేవా రెడ్డి, డాక్టర్ సత్యప్రసాద్, ఫైర్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ఏర్పాటు చేసిన చలివేంద్రానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు అధికారులకు శాలువాలతో ఘనంగా వార్త స్టాఫ్ రిపోర్టర్ భూమిరెడ్డి వెంకటేష్,అర్బన్ రిపోర్టర్ వల్లశీ కొండు వెంకటరమణ మరియు కె.వి సుబ్బారావు సి,వి నాగేశ్వరరావు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది, ఈ సందర్భంగా సీఐ సీతారామి రెడ్డి, ఎస్ఐ కొండారెడ్డి, ఎక్సైజ్ శాఖ ఎస్సై సతీష్ కుమార్, వాసుదేవా హాస్పిటల్ డాక్టర్ వాసుదేవ రెడ్డి, ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ సత్యప్రసాద్ లు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరమన్నారు, ఎండలు మండిపోతున్న ఈ సమయంలో బాటసారులకు, విద్యార్థులకు, డైలీ కూలీలకు, తోపుడు బండ్ల వ్యాపారస్తులకు, ఆటో వారికి దాహార్తిని తీర్చడం కన్నా గొప్ప పుణ్యకాలం మరొకటి లేదన్నారు, ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల సమాజంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు, వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే మంచినీళ్లు ఎంతో కీలకమన్నారు, దాతలు ముందుకు వచ్చి ఇలాంటి ఏర్పాటు చేయడం వల్ల సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు, ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్న చలివేంద్రాలు ప్రస్తుత వేసవి కాలంలో సామాన్య ప్రజలకు తాగునీరు అనేది అత్యవసరంగా మారిందన్నారు, మార్కెట్లో లీటర్ దాదాపు 20 రూపాయలు విలువ ఉందని ఇటువంటి తరుణంలో రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛమైన మినరల్ వాటర్ కూల్ వాటర్ ద్వారా ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో గొప్ప విషయం అన్నారు, ఈ ఉచిత చలివేంద్రాలు వారి దాహార్తిని తీర్చడమే కాకుండా ఆర్థికంగా కూడా ఎంతో ఆసరాగా నిలుస్తాయని పలువురు కోరారు, మరికొందరు కూడా ముందుకు వచ్చి మరికొన్ని



చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చుట కొరకు కృషి చేయాలని వారు కోరారు, వేసవికాలంలో చలివేంద్రాల వద్ద ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్నటువంటి ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూడా అందుబాటులో ఉండే విధంగా చలివేంద్ర నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ వాసుదేవరెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, ఆవోపా సెక్రటరీ సీ,వీ నాగేశ్వరరావు, వల్లం కొండు రాఘవేంద్ర, అనిత్, ఖాదర్ భాషా, ఆవులేటి శేఖర్ రాయల్,ఓబులేష్, చాన్ బాషా, శీలం శంకర్, తో పాటు పలువురు సహకరించిన దాతలు ఎక్సైజ్, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచి సువర్ణరాజు ఐదేళ్ల పాలన సువర్ణం

**పాలకవర్గం గ్రామాభివృద్ధి సేవలకు పోడూరు ప్రజల ప్రశంసలు**
**అభివృద్ధి పనులు ఎన్నో.. మరెన్నెన్నో**
**మరికొంత కాలం ఇదే పాలకవర్గం ఉంటే.. బాగుండే**
**గ్రామంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం**
**సిసి రహదారులు, డ్రెయిన్లు, పారిశుద్ధ్యం వీధిదీపాలు, స్వచ్ఛమైన తాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి, కాలువ రేవుల ఏర్పాటు, చెరువుల పూడిక తీత వంటి మౌలిక సదుపాయాలు**

**పోడూరు, ( ప్రజాజ్యోతి ), – ఏప్రిల్ –03 :** గ్రామ ప్రథమ పౌరుడిగా సర్పంచి స్థానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాల అమలు వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ గ్రామాన్ని ముందుకు నడిపే ప్రజాప్రతినిధి సర్పంచి. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమగ్ర అభివృద్ధి సాధించడం సర్పంచికి ధ్యేయంగా ఉండాలి. అలాంటి ఆదర్శవంతమైన సేవలను అందించి నియోజకవర్గంలోనే ప్రథమ స్థానంలో పోడూరు గ్రామపంచాయతీ సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు నిలిచారన్న ప్రశంస సాక్షాత్తు ఆచంటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారంటే అతిశయోక్తి లేదు. పోడూరు గ్రామపంచాయతీ సర్పంచి 2021 నుంచి 2026 వరకు విశిష్ట సేవలు అందించిన సువర్ణరాజుకు పోడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రుద్రరాజు రామభద్రరాజు, పితాని సత్యనారాయణ, గంటా భాస్కరరావు, మంతెన వెంకటరామరాజు, కండిబోయిన లక్ష్మీపార్వతి, బొక్క కుమారి, పెచ్చెట్టి వెంకటలక్ష్మి, పమ్మి ఝాన్సీ, దండు కోటిరాజు, ఎంపీటీసీలు ఇందుకూరి సీతారామరాజు, పోడూరి నాగరాజారావు, ఉప సర్పంచ్ శిలబోయిన జయరామకృష్ణ,కి పంచాయతీ కార్యాలయ సిబ్బంది నార్ని నారాయణమూర్తి, పంచాయితీ కార్యదర్శి ఎం. వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది, గుమస్తా తదితరులు పాల్గొని పూలమాలలు వేసి,దుస్సాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సువర్ణరాజు మాట్లాడుతూ తన పదవీకాలంలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు సహకారం ఎంతో ప్రేరణనిచ్చిందని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుత ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రాజకీయ భేదాలను పక్కనబెట్టి గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. నేను అడిగిన ప్రతి అభివృద్ధి పనికి ఆయన వెంటనే స్పందించి పూర్తి సహకారం అందించారని. ప్రజల అవసరాలను గుర్తించి పనిచేసే నాయకుడిగా ఆయన నిలిచారన్నారు. ఆయన సహకారంతోనే పోడూరు గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయని అని సర్పంచి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొనియాడారు. అలాగే గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి చెరకువాడ శ్రీరంగనాథరాజు కూడా గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించారని గుర్తుచేశారు. ఉప సర్పంచి శీలబోయిన జయరామకృష్ణ తనకు అన్ని కార్యక్రమాల్లో చేదోడువాదోడుగా ఉంటూ సలహాలు, సూచనలు, వార్డు సభ్యుల సమాలోచనతో సమర్థవంతంగా సహకరించారని పాలకవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధికి



అహర్నిశలు కృషిచేసిన చెట్టిబత్తుల సువర్ణ రాజు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో ఆయన మరెన్నో ప్రజలు మనల్ని పొందే పదవులు అధిరోహించాలని పలువురు కోరుతున్నారు.

**సువర్ణ రాజు సర్పంచిగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు.**

సర్పంచ్ సువర్ణరాజు తన పదవీకాలంలో పోడూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ ప్రజలకు మైక్రో ఫిల్టర్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, హిందూ స్మశానవాటికలను అభివృద్ధి చేయడం, పంచాయతీ చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడం, కాలువల్లో రేవులు నిర్మించడం, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి చేయడం వంటి అనేక పనులు చేపట్టి గ్రామ రూపురేఖలను మార్చారు. అంతేకాకుండా ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన గ్రామంలోని అన్ని కులాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సర్పంచ్‌ను ఘనంగా సన్మానించడం విశేషంగా నిలిచింది. ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో ఐక్యతకు, అభివృద్ధి పట్ల ఉన్న కృతజ్ఞతాభావానికి ప్రతీకగా నిలిచింది.

# సిరిపురం తెజేశ్వరరావ్ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతం





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :–యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయం లో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా స్థాయి కార్యశాల విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్ పాల్గున్నారు. జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు ,రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, మాట్లాడుతూ కార్యక్రమంపై అవగాహన, బూత్ స్థాయి వరకు సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేయడం, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో చేరేలా చేయడం, తప్పులు సరిచేయడం మరియు ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, బలోపేతంగా మార్చే విధంగా కార్యకర్తలు ఎలా పనిచే యాలో మార్గనిర్దేశంచేసి,.నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతు పాపారావు పేడాడ సూరపునాయుడు జిల్లా కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమ ఇంచార్జ్ చింతు పాపారావు ,రాష్ట్ర ఐటి సెల్ కన్వినర్ సింగుపురపు వెంకటరమణ కో ఇంచార్జ్ లు తిర్లంగి శ్రీనివాసరావు ,కొర్రాయి బాలకృష్ణయాదవ్ బీజేపీ నాయకులు పోకతోట సింహాచలం రాష్ట్ర యువమోర్చ ఉపాధ్యక్షులు బూరె నరేంద్రచక్రవర్తి ,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పూజారి చెల్లయ్య , బిఎల్ఎ 1 కమిటీ సభ్యులు, జిల్లా పదాధికారులు, మోర్చాల అధ్యక్షులు, మోర్చాల ప్రధాన కార్యదర్శులు,మండల అధ్యక్షులు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# ఐదేళ్ల ప్రజాసేవ సంతృప్తినిచ్చింది

**: సువర్ణరాజు**
**ప్రజల ఆశీర్వాదం మంచి చేసేందుకు కారణమైంది**
**నాటి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, నేటి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సహకారం ప్రగతి పదంలో నిలిపింది**
**మౌలిక వసతులతో పాటు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మార్గమైంది**
**తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు**



**పోడూరు , ( ప్రజా జ్యోతి ), ఏప్రిల్ – 3 :** గ్రామ సర్పంచిగా ఐదేళ్ల ప్రజాసేవ పూర్తి సంతృప్తిని ఇచ్చినదని మండల కేంద్రమైన పోడూరు గ్రామ సర్పంచి చెట్టి బత్తుల సువర్ణరాజు అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లా డుతూ పోడూరు గ్రామ స్తులు నాపై నమ్మకం తో నన్ను ఆనాడు సర్పంచ్ గా తమ అమూల్యమైన ఓటు వేసి ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని ఏనాడు వమ్ము చేయ కుండా కుల, మత రాజకీయా లకతీతంగా పనిచేయడం జరిగినదని అన్నారు. ప్రభుత్వ ప్రజాప్రతి నిధుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగినదని తెలిపారు. నాటి ఆచంట ఎమ్మెల్యే, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ప్రస్తుత ఆచంట ఎమ్మెల్యే మాజీమంత్రి పీతాని సత్యనారాయణ సహాయ సహకారాలతో కోట్లాది రూపాయలు వెచ్చించి సిసి రహదారులు, డ్రైనేజీలు, వివిధ శాఖలకు సంబంధించిన భవనాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక అభివృద్ధి పనుల నిర్మాణ కృషి చేయడం జరిగిందని అన్నారు. అంతేగాక ఉపాధి హామీ పథకం ద్వారా పంట బోదేలు,, పంట కాలువ, చెరువులు బాగు చేయించి రైతు సోదరులకు తనవంతుగా కృషిచేశానని అన్నారు. ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సహకారంతో తాను గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరిగినదని అందుకు తోడ్పాటును అందించిన పాలకవర్గ సభ్యులకు, గ్రామప్రజలకు, అధికార యంత్రాంగానికి సిబ్బందికి గ్రామ సర్పంచి సువర్ణ రాజు వారి పదవి ముగింపు సందర్భంగా పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మురళీకృష్ణంరాజును కలిసిన ప్రత్తిపాడు నియోజకవర్గ పాస్టర్స్ సంఘ నాయకులు

**--ఈ నెల 5న నిర్వహించే 19వ క్రీస్తు పునరుత్థాన మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం**



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 03( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజును ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆయన నివాసంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5 వ తేదీ ఆదివారం ధర్మవరం గ్రామంలో పాస్టర్ రెవ॥ బి. జోసఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే 19వ వార్షిక క్రీస్తు పునరుత్థాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా కోరారు. మురళీకృష్ణంరాజును ఆహ్వానించిన వారిలో పాస్టర్స్ జిల్లా అడ్వైజర్ రెవ॥ అబ్రహాం సామ్యూల్,రీజనల్ చైర్మన్ రెవ॥ గుడాల ప్రభాకర్,జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యులు వల్లూరి రత్నం,మండల అడ్వైజర్, ఎబిసిడి,ప్రసాద్,మాజీ అధ్యక్షులు ఓకసీమ,తాటిపర్తి పాస్టర్, జి ప్రేమానంద్,సిహెచ్ జోషావాతో పాటు పత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు పాస్టర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోన బాబ్జి,ఎడ్ల సత్యనారాయణ కోలా తాతబాబు గారు,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు,దాడి పుత్రయ్య పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోళగుంద - డనాపురం రహదారి పనులు ప్రారంభం



**హోళగుంద, ఏప్రిల్ 3,ప్రజా జ్యోతి న్యూస్ –** గత కొన్ని దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోని ఆదోని, డనాపురం, హోళగుంద ప్రధాన రహదారి నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా ఆదోని,హోళగుంద ప్రధాన రహదారికి ప్రభుత్వము కనీసము మరమ్మత్తు పనులు కూడా చేపట్టకపోవడంతో రహదారి అంతా పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు నిండుగా ఉన్నాయి. అయితే ధనాపురం నుండి హోళగుందకు 25.5 కిలోమీటర్లకు ప్రభుత్వము 13.74 కోట్ల నిధులు సమకూర్చి అవి రెండు భాగాలుగా విడుదల చేసింది. ధనాపురం నుండి ఒక గుత్తేదారునికి, హోళగుంద నుండి మరొక గుత్తేదారునికి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టుటకు అప్పగించింది. రహదారి నిర్మాణ పనులలో భాగంగా నాగనాథనహల్లి గ్రామం వద్ద సిసి రహదారి నిర్మాణ పనులు చివరి దశలో ఉండడంతో రహదారి నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభిస్తున్నట్లు సమాచారం అదేవిధంగా హోళగుంద ప్రారంభం నుండి అర కిలోమీటర్ సిసి రహదారి నిర్మాణం చేపట్టాల్సి ఉండడంతో 12.8 కిలోమీటర్ లింగంపల్లి వరకు బిటి రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. అందులో భాగంగానే గత రెండు రోజుల నుండి హొళగుంద నుండి రహదారి పనులకు సంబంధించి హిటాచి యంత్రం ద్వారా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గుత్తేదారులు తెలియజేశారు.

## నేడే ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ


**రామాపురం ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా రామాపురం మండలంలో 13 గ్రామపంచాయతీలలో 17-2 -2026 నుండి 28- 3- 2026 వరకు జరిగిన సామాజిక తనిఖీ పనుల పైన శనివారం ఉదయం మధ్యాహ్నం మూడు గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో ప్రజావేదిక ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో జాషువా అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు ఆ శాఖ సంబంధించిన అధికారులు హాజరు కావాలనే ఆయన కోరారు.

## వైభవంగా లంకా దహనం



**హోళగుంద,ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి న్యూస్–** మండల పరిధిలోని గజ్జహళ్ళి గ్రామం నందు వెలిసిన శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు నిర్వహించిన లంకా దహన కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. గజ్జహల్లి గ్రామం నందు 29 వ వార్షిక రథోత్సవ కార్యక్రమం నాలుగు రోజులపాటు పోతులింగేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ ఆవరణ నందు ఏర్పాటుచేసిన లంక దహన కార్యక్రమంలో భాగంగా రకరకాల, రంగురంగుల బాణాసంచా కాలుస్తుండడంతో భక్తులకు ఎంతో కనువిందు చేశాయి. అదేవిధంగా లంకా దహన ఉత్సవాలలో రాతి గుండ్లు ఎత్తే కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. రథోత్సవ ఉత్సవాలలో ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ బనగానపల్లె కార్యధర్శి శివయ్య




**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** ఈ ప్రపంచానికి శాంతి, సహనం, ప్రేమ, కరుణ, త్యాగం వంటి లక్షణాలను బోధించడమే కాకుండా ఆచరించి చూపిన ఏసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుందాం...నా దేశ ప్రజలందరికీ క్రైస్తవ సోదరి సోదరీమణులు అందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు

# తెలుగుదేశం ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ



నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వలయాలకు మహర్దశ నెలకొన్నదని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఈరోజు రామాపురం మండలం లోని చిట్లూరు గ్రామం ముసలి రెడ్డి గారి పల్లెలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో నూతన నిర్మించనున్న శ్రీ రామాలయానికి గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ద్వారా భక్తి భావం పెంపొందడమే కాకుండా సామాజిక ఐక్యత బలపడుతుందని తెలిపారు. ఈ రామాలయం నిర్మాణం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. భూమి పూజ కార్యక్రమంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖశాంతులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టిడిపి కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా శ్రీ కదిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ రథోత్సవంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం లో నాగసముద్రం గ్రామంలో కొండపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ కదిరి లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ రథోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గుంతకల్లు మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించు కుని, ప్రత్యేక పూజా కార్యక్ర మాల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. ప్రజల సుఖశాంతు లు, అభివృద్ధి కోసం స్వామి వారి సన్నిధిలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## సరిహద్దు గ్రామాల్లో నేరాలపట్ల అవగాహన

ఎస్సై సంతోష్ కుమార్ఆధ్వర్యంలో గ్రామాల సందర్శన



**చింతూరు ఏప్రిల్,3 ప్రజాజ్యోతి** చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విలేజ్ విజిట్ కార్య క్రమం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా , పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ , ఎస్పి బొడ్డు హేమంత్ , సిఐ గోపాలకృష్ణ నేతృత్వంలో చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిమ్మలగూడెం,కుయుగూరు చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు పోలీస్ స్టేషన్ అవడంతో, గంజాయి అక్రమ రవాణా, కొత్త వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరలపట్ల అప్రమత్తం గా ఉండాలని,అలాగే గ్రామంలోని సమస్యలను తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,ఎస్ఐ సంతోష్ కుమార్తో పాటు,ఎ ఎస్ఐ దొర,పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**కుందుర్పి( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 3 రిపోర్టర్ హేమంత్ :** తెనగల్లు గ్రామానికి చెందిన గోపి భార్య " జయశ్రీ " ( 27 ) ముగ్గురు పిల్లలు, పెద్ద పాపవిక లాంగురాలు, రెండు పాపకు 8 సంవత్సరాలు, మూడో బాబుకు 5 సంవత్సరాలు, ఈరోజు అనగా 03-04-2026 అనంతపురం నుండి కళ్యాణదుర్గం కు వస్తుండగా అనంతపురం నగర సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం అందింది వివరాల్లోకి వెళితే ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి స్థానికులు స్పందించి ఆసుపత్రికి తరలించారు ఆమె అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందారు ప్రమాదం ఎలా జరిగింది అనేది ఇంకా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది !

## రామాపురం మండల గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**రామాపురం ఏప్రిల్ 03 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీల సభ్యులు మరియు సర్పంచ్‌ల పదవీకాలం బుధవారం 02-04-2026తో ముగియనున్న నేపథ్యంలో, ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఎన్నికైన ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించే వరకు గ్రామపంచాయతీల పనులు సక్రమంగా సాగేందుకు ప్రత్యేక అధికారులను నియమించిందని ఎంపీడీఓ జాషువా అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 143(3) ప్రకారం, జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ అధికారంతో ఈ నియామకాలు చేపట్టబడ్డాయని అన్నారు. గురువారం ఈరోజు నుండి ఈ ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలు చేపట్టి, గ్రామపంచాయతీల పరిపాలన, సేవల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నారన్నారు. కింద కనిపించిన గ్రామ పంచాయతీలకు

**నియమితులైన ప్రత్యేక అధికారులు వివరాలు:**

ఏ. జాషువ (ఎంపీడీవో) -- చిట్లూరు, గోపగుడిపల్లె, సుద్దమల, రాచపల్లె. డి. పద్మావతి (డిప్యూటీ ఎంపీడీవో) -- బండపల్లె, గువ్వలచెరువు, నల్లగుట్టపల్లె. ఏ. సులోచన (డిప్యూటీ ఎంపీడీవో జిఎస్ డబ్ల్యూ ఎస్) -- సరస్వతిపల్లె ఎస్. వెంకటేశ్వర్లు (తహసీల్దార్) -- హసనాపురం. సి. రామకృష్ణుడు (ఎంఈఓ 1) -- కల్పనాయనచెరువు, కాసిరెడ్డి గారిపల్లె. పి. జయచంద్ర (ఎంఈఓ 2) -- కుమ్మరపల్లె, నీలకంట్రావు పేట. గ్రామపంచాయతీ లకు నియమించడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలకు నియమించిన ఈ ప్రత్యేక అధికారులు తక్షణమే బాధ్యతలు స్వీకరించి, సంబంధిత అధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని . జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదలైన ఈ ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయని అన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయనికి శంకుస్థాపన చేసిన ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్లా బుచ్చిబాబు



**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డా బీ ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామంలో ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు మెరుగైన నీటిపారుదల సౌకర్యాలు అందించేందుకు ఈ కార్యాలయం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రైతుల సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్యల పరిస్కారం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఓగురి భాగ్యశ్రీ, కూటమి నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా బిజెపి 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ' ప్రశిక్షణ తరగతులు



**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహాభియాన్ - 2026" మండల స్థాయి శిక్షణా తరగతులు గురువారం అత్యంత ప్రతిష్టాత్మ కంగా ప్రారంభమయ్యాయి. బిజెపి ?మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ సిద్ధాంతాలు, బలోపేతం మరియు భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**పార్టీ బలోపేతం:**

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి అవసరమైన విషయ పరిజ్ఞానాన్ని కార్యకర్తలకు అందించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం.

**పార్టీ ఆవిర్భావం:**

బీజేపీ ఆవిర్భావం, పార్టీ ఎదుగుదల కోసం మహనీయులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**కార్యకర్తల విధివిధానాలు:**

ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో ఉంటూ, ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను ఎలా తీసుకెళ్లాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అర్జుల మురళీకృష్ణ, కొవ్వాక శ్రీనివాసరావు, కొండేపాటి రామకృష్ణ (ఏఎంసీ వైస్ చైర్మన్) విచ్చేశారు. వారితో పాటు జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొండపల్లి దుర్గాప్రసాద్, బొరగం వెంకటలక్ష్మి, కరీబండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో వంకా కాంచనమాల, చాట్రాతి లీలా ప్రసాద్, భీమిరెడ్డి సత్యవర ప్రసాద్ రెడ్డి, వీరంకి బాలు, పులగం సుబ్బారెడ్డి, కేతిరెడ్డి నెహ్రూ రెడ్డి, రేపాక గోపాలం, గడ్డం రామకృష్ణ, సోమిరెడ్డి, ఊక సూర్యచంద్రం, గుజ్జు ప్రసాద్ మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.?"కార్యకర్తలే పార్టీకి ప్రాణం. ఈ ప్రశిక్షణ తరగతుల ద్వారా ప్రతి కార్యకర్త ఒక నాయకుడిగా ఎదిగి, పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తారు." బీజేపీ మండల నాయకత్వం

## హెల్మెట్ ధరిస్తేనే ప్రాణ భద్రత: ఏప్రిల్ 16 నుంచి కఠిన అమలు

శిరో రక్ష -- ప్రాణ రక్ష తో ప్రమాదాల నియంత్రణకు పోలీసుల దృఢ సంకల్పం



**బాపట్ల ఏప్రిల్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు బాపట్ల జిల్లా పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా శిరో రక్ష -- ప్రాణ రక్ష కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 16 నుంచి హెల్మెట్ తప్పనిసరి చేయనున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం ఆందోళనకరమని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్ ధరించకపోవడమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. హెల్మెట్ ఉపయోగిస్తే ప్రమాదం జరిగినప్పటికీ తలకు గాయాలు తక్కువగా ఉండి ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు విధులకు హెల్మెట్‌తో రావాలని అన్ని శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖ చర్యలకు సహకరించి రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

: సత్తి ప్రభాకర్ రెడ్డి

**తనను విశ్వసించిన ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన దేవుని అద్వితీయ కుమారుడు యేసుప్రభు**

**ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు**



**పెనుమంట్ర, ( ప్రజాజ్యోతి), ఏప్రిల్ -2 :** తన ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన దేవుని అద్వితీయ కుమారుడు, లోక రక్షకుడు యేసుక్రీస్తు అని రెవరెండ్ సత్తి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పెనుమంట్ర మండలంలోని పలు ప్రార్థన మందిరాలలో యేసుక్రీస్తు సిలువ త్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రేమ, దయ, క్షమాపణ కలిగిన యేసు బోధనలు అనుసరణీయమని బోధిస్తూ ప్రార్థనలు నిర్వహించారు. ఆయా గ్రామాల పురవీధులలో క్రైస్తవులు ప్రదర్శనలు నిర్వహించి, ఉపవాస ప్రార్థనలు చేశారు.బ్రదర్ శామ్యూల్ ఫ్రెడ్రిక్, మార్టేరు బేతనియ ప్రార్థన మందిరం, ఫాదర్ కృస్టోఫర్ లూథరన్ చర్చిలు పెద్ద పేట,తోక పేట, యేసుక్రీస్తు ప్రార్థన మందిరం, నెగ్గిపూడి, సహో. గుత్తుల సాల్మన్ దొర వనంపల్లి,కర్మెల్ ఆధ్యాత్మిక కేంద్రం, రెవరెండ్ ప్రేమ్, ఆలమూరు జీడియం, పెనుమంట్ర లూథరన్ చర్చ్, డాక్టర్ మోజేష్ మన్న చర్చ్, రెవరెండ్ శిలం జ్యోతిబాబు పాలమూరు మన్నా చర్చ్,నక్క క్రీస్తుదాసు జుత్తిగ, జోసెఫ్ నత్తరామేశ్వరం, మిఖాయల్ బ్రాహ్మణ చెరువు, నామాల ఆశీర్వాదం బ్రాహ్మణ చెరువు, బైబిల్ మిషన్, విశ్వాసరావు పంపన వారి పాలెం,స్టీఫెన్, యాళ్ల డేవిడ్ పిఎఫ్సి ప్రార్థన మందిరాలలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనలలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## శాశ్వత రాజధాని అమరావతి పై హర్షం వ్యక్తం చేసిన తెదేపా నాయకులు - హెచ్ ఎన్ రాము



**హిందూపురం: ప్రజాశక్తి న్యూస్: ఏప్రిల్ 03: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధం చేస్తూ ఉభయ సభలో తీర్మానాన్ని ఆమోదించిన నేపథ్యంలో హిందూపురం మండలం కిరికేర పంచాయతీ కిరికేర గేట్ నందు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నేతలతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీ తెలుగుదేశం పార్టీ హిందూపురం మండలం అధ్యక్షులు హెచ్ ఎన్ రాము మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి ఆదినారాయణ ప్రదీప్ శంకర మాజీ ఎంపీటీసీలు అంజి ఆంజనేయులు ప్రకాష్ మాజీ సర్పంచలు మంజునాథ్ చెకిరప్ప ఐటీడీపి రామాంజి సురేష్ నరేష్ బాబు నారాయణప్ప టీజీ నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## వాటర్ కూలర్ ను విరాళం అందజేసి బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 3 ప్రజా జ్యోతి ప్రతినిది** వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు బనగానపల్లె మాజీ సర్పంచ్ గౌరవనీయులు శ్రీ బి.సి. రాజారెడ్డి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్‌ను విరాళంగా అందజేశారు. కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ప్రిన్సి పాల్ డా. ఎస్. లలిత గారి విజ్ఞప్తి మేరకు అప్పట్లో ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత గారు మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజారెడ్డి చేసిన ఈ సేవా కార్యక్రమం అభినంద నీయమని తెలిపారు. బోధనా, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో తిరోగమనంలో విద్యా రంగం

- నేలవిడిచి సాముచేస్తున్న జిల్లా మంత్రులు
- రాష్ట్రంలో,జిల్లాలోనూ భూ దోపిడీకి సిద్ధపడుతున్న ఆమాత్యులు
- మూలపేట లో అక్రమ భూసేకరణకు సిద్ధపడితే రైతులు తరుపున పోరాటం
- వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్

**అమదాలవలస, ప్రజాజ్యోతి న్యూస్:** నారా లోకేష్ కు తన శాఖ పట్ల కనీస అవగాహన లేని వ్యక్తి ని ముఖ్యమంత్రి చేయాలనుకోవడం, ప్రజలు హాస్యంగా భావిస్తున్నారని వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు.శుక్రవారం తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడారు. గత వైసిపి హయాంలో ప్రభుత్వ బడులు గణనీయమైన పురోగతి సాధించి, దేశంలోనే అక్షరాస్యత పరంగా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రభుత్వ బడులకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి, ఎన్రోల్మెంట్ గణనీయంగా పెరిగేలా చేసిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ తిరుగమనంగా ఉండటం బాధాకరం అన్నారు.గత ప్రభుత్వ జగన్ మోహనరెడ్డి హయాంలో ఇంగ్లీష్ మీడియం, టోఫెల్ తదితర సిలబస్ లను ప్రవేశ పెట్టి విద్యను పేదవాడికి అందుబాటులోకి తెస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వశీ అవన్నీ తొలగించి విద్యను పేదవాడికి దూరం చేసింది అని ఎద్దేవ చేశారు ఇటీవల పార్లమెంటులో కేంద్ర మానవ వనరుల మంత్రి చేసిన ప్రకటన ఇందుకు మచ్చుతునక అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ప్రవేశాల సంఖ్య గణనీయంగా తగ్గుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆ సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తుందన్నారు. ఇది ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్ బడులకు పెద్ద పేట వేసే కుట్రపూరితమైన చర్యగా పేర్కొన్న చిరంజీవి నాగ్, ఇందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో అటు రాష్ట్రం లోనూ,ఇటు జిల్లాలోనూ దోపిడీ రాజ్యం కొనసాగుతుందని వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ ఎద్దేవా చేశారు.అమరావతి రాజధాని పేరుతో రెండవ విడత భూసేకరణ పేరుతో అక్కడ తండ్రి కొడుకులు భూదందాకు సిద్ధపడితే, జిల్లాలోని మూలపేట పోర్టు పేరుతో 15 వేల ఎకరాల భూముల సేకరణ పేరుతో బాబాయ్ -అబ్బాయి లు డ్రామాలకు తెరలేపారని అయన విమర్శించారు.



రాష్ట్రంలో ధాన్యాగారానికి గిన్నెగా ఉంటూ,దేశానికి ఆహార ధాన్యాలు ఎగుమతులు చేసిన ప్రాంతంగా ఉన్న అమరావతిని రాజధాని పేరుతో ధ్వంసం చేయటం తగదన్నారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను కలిపి రాజధానిగా ఏర్పాటు చేయడం వలన ఎవరికి ఎటువంటి నష్టం ఉండదన్నారు. ఇదే వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉద్దేశం అన్నారు.అమరావతి రాజధాని ప్రాంతంగా,ఒక సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే కోరుకుంటున్నారని విమర్శించారు.అమరావతిని రాజధానిగా చేస్తూ అసెంబ్లీ లో చేసిన తీర్మానం అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టిన ప్రభుత్వం,మండలిలో ఆమోదానికి పంపకపోవటం ప్రభుత్వం యొక్క దూకుడు స్వభావాన్ని తేటతెల్లం చేస్తుందని అక్షేపించారు. దీనిని పార్లమెంటులో ఆమోదించటం , ప్రత్యేక చట్టం చేయడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లుగా ఉందన్నారు. ఇప్పటికైనా అమరావతిలో రెండవ విడత భూ సేకరణ చేయాలని ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలన్నారు ఇది కేవలం ఆర్థిక దోపిడీకి అధికారంలో ఉన్న తండ్రీ,కొడుకుల స్కెచ్‌గా ఆయన అభివర్ణించారు. జిల్లాలో మూలపేట పోర్టు నిర్మాణం వైసిపి ప్రభుత్వ హయంలోనే అన్ని అనుమతులు మంజూరు చేసి పోర్టు నిర్మాణానికి ఒక కొలిక్కి తీసుకువచ్చిన వైసీపీ సర్కార్ హయాంలో, రైతులు భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు.పనులు సాఫిగా జరుగుతున్న తరుణంలో మంత్రులుగా ఉన్న బాబాయ్, అబ్బాయి లు ఆర్థిక దోపిడీ కి పాల్పడేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అక్రమ పద్దతిలో దోపిడీ కి పాల్పడితే, రైతులు తరుపున వైసీపీ ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం అవుతుందని హెచ్చరించారు. గతంలో కాకరపల్లి ప్లాంట్ నిర్మాణానికి ప్లాన్ చేస్తూ, బాధ్యత గల ప్రజా ప్రతినిధులు గా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, తదితరులు అడ్డుకున్న విషయాన్నీ గుర్తు చేశారు. ప్రచార ఆర్భాటాలు తప్ప, జిల్లా కు గానీ, జిల్లా అభివృద్ధికి గానీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా మంత్రి అచ్చం నాయుడు చేసిందేమీ లేదని ఆక్షేపించారు. ఎప్పటికైనా డాంభికాలు మానుకొని, జిల్లా అభివృద్ధిలో బాధ్యత గల ప్రజాప్రతినిధులు గా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు రాష్ట్ర వాలంటీర్ విభాగం కార్యదర్శి పైడి రాణా ప్రతాప్ రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లం శెట్టి ఉమా మహేశ్వరరావు జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి మెట్ట కృష్ణమరాజు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్ మాజీ ఎంపీటీసీ వైస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం** అన్నవరం సత్య నారాయణ స్వామి పుణ్యక్షేత్రంలో జరగనున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ ఈవో, జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ రావు శుక్రవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. భక్తుల అంచనా, వారికి వసతి, భోజనం, ప్రసాదాల పంపిణీ, దర్శనాల కల్పన వంటి ఏర్పాట్లపై చర్చించారు. గత ఏడాది వీవీఐపీల దర్శనాల్లో జరిగిన లోపాలు పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



**(ప్రజా జ్యోతి) కాకినాడ జిల్లా**తుని పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేందిర ప్రసాద్ శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ఎస్ అన్నవరం రామకృష్ణ నగర్ కాలనీ వెనుక కొండ పోరంబోకు భూమిని, మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) స్థల సేకరణకు ఉప్పరావు కాలనీ వెనుక ప్రదేశాన్ని పరిశీలించారు. మురుగునీటి శుద్ధి ప్రాజెక్టు కోసం భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ జీ. వి. ఎస్. ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పిఠాపురం పట్టణంలోని బీసీ వసతి గృహాన్ని పీడీ శివరామ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించి, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, బాత్రూములు, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఉంటాం మాజీ జెడ్పీటీసీ గడ్డమణుగు రవికుమార్ భరోసా

**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ జెడ్పీటీసీ సభ్యులు గడ్డమణుగు రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆయన జీలుగుమిల్లి గ్రామంలో పర్యటించి, ఇటీవల జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.







**మురారి రాజు కుటుంబానికి పరామర్శ**

జీలుగుమిల్లి గ్రామం కాపుల బజారుకు చెందిన మురారి రాజు నాలుగు రోజుల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రవికుమార్ రాజు నివాసానికి వెళ్లి, తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులను చూసి ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

**లైన్‌మెన్ మనోహర్ మృతి పట్ల సంతాపం**

అనంతరం, ఇటీవల మరణించిన విద్యుత్ శాఖ లైన్‌మెన్ గుమ్మాపు మనోహర్ కుటుంబ సభ్యులను రవికుమార్ పరామర్శించారు. గ్రామంలో అందరితో కలిసిపోయే మనస్తత్వం కలిగిన మనోహర్ మరణం జీలుగుమిల్లి గ్రామానికి తీరని లోటని ఆయన అన్నారు. పుత్రశోకంతో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరమూ కాదని, ఆ కుటుంబానికి దేవుడు మనశ్శాంతిని ప్రసాదించాలని కోరుకున్నారు.కార్యక్రమంలో పాల్గొన్న బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి గ్రేస్ మందిరంలో మిన్నంటిన ఆధ్యాత్మికత క్రీస్తు సిలువ త్యాగ స్మరణలో భక్తులు

**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)**ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రేస్ మందిరంలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. మానవాళి పాప పరిహారార్థం యేసుక్రీస్తు సిలువపై అనుభవించిన అపార శ్రమలను, ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ ప్రత్యేక ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.


**దైవజనుల నేతృత్వంలో ప్రత్యేక ఆరాధన:**


మందిర దైవజనులు పాస్టర్ ఎజ్రా శాస్త్రి, సిస్టర్ నిర్మలాశాస్త్రిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సిలువపై యేసు ప్రభువు పలికిన ఏడు శ్రమల మాటల పఠనం, వాటిపై ధ్యానం ప్రధానాంశంగా సాగింది. ఏడుగురు విశ్వాసులు ఆ ఏడు మాటలను చదవగా, మరో ఏడుగురు ఆ మాటల వెనుక ఉన్న దైవిక సందేశాన్ని, ప్రాముఖ్యతను సంఘస్తులకు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ప్రతి మాటపై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**సిస్టర్ నిర్మలాశాస్త్రి సందేశం:**

ఈ ఆరాధనలో సిస్టర్ నిర్మలాశాస్త్రి పాల్గొని ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు సిలువపై చూపిన నిరుపమానమైన ప్రేమను, తనను హింసించిన వారిని సైతం క్షమించిన ఆయన గొప్ప గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఆమె నడిపించిన స్తుతి గీతాలు, ప్రార్థనలు విశ్వాసులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి.





**భారీగా తరలివచ్చిన భక్తులు:**

క్రీస్తు ప్రేమను, త్యాగనిరతిని చాటిచెప్పిన ఈ ప్రార్థనల కూడికలో ఇజ్రాయిల్, జ్యోతి, నాగరాజు, తిరుపతిరావు, గంగాధర్, వెంకట్రావు, మహేష్‌తో పాటు సంఘ పెద్దలు, యవ్వనస్తులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానికిగా అమరావతిని ఆమోదించిందినందుకు కూటమిలో భాగంగా నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలుపుతున్న ,,,, బిజెపి చిట్టా మధు,,,



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు బిజెపి కార్యాలయంలో బిజెపి అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ,2014 నుంచి 5 కోట్ల ప్రజలు ఆకాంక్ష అయిన అమరావతికి,చట్ట బద్దత కల్పించే బిల్లుకు దేశంతా ఏకగ్రీవ మద్దతుగా, అంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని రాజధాని బిల్లును లోకసభ ఆమోదించి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆనందం చీకట్లో నుంచి వెలుగులోకి వచ్చినట్లు ఉందని వైఎస్సార్ చేసిన తప్పులు మూడు రాజధానిలు మూడు పట్టణాలు అంటూ, ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని అక్కర్లేదు అంటూ ప్రజలను మోసపూరిత చేస్తూ ,భ్రమలో మళ్ళీస్తున్న నాయకులకు చెంపదెబ్బ కొట్టినట్లు చేసిన కూటమి ప్రభుత్వానికి,అమరావతి రాజధానిగా 2014లో శంకుస్థాపన చేసిన మనదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలుపుతూ ఆనందంతో హర్షం వక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలకు ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బన్న.



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం (ప్రజా జ్యోతి) ప్రతినిధి బోర శివారెడ్డి** గొల్లప్రోలు టిడిపి కార్యాలయం మాజీ ఎమ్మెల్యే వర్మ , వర్మ కుమారుడు గిరీష్ వర్మ ఆదేశాల మేరకు గొల్లప్రోలు టౌన్ అధ్యక్షులు గుండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ స్థాయిలో కారణం గారి తోట డైనమైట్స్ టీం కు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. గొల్లప్రోలు క్రికెట్ ఆడుతున్న యువతను గుర్తించి వాళ్లకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు.టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ యువతను మరింత ప్రోత్సహించేందుకు టిడిపి అండగా ఉంటుందని. ఇంకా యువతను ప్రోత్సహించేందుకు . వారికి అండగా ఉంటామని అన్ని విధాల యువతను ఆదుకుంటామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గొల్లప్రోలు పట్నంలో క్రికెట్ ఆట మీద ఆసక్తిగా ఉన్నవాళ్లు టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ప్రోత్సహిస్తున్నారని.,అలాగే పార్టీలకు అతీతంగా శుక్రవారం శివరామన్యం డైనమైట్ టీం కు కిట్లు పంపిణీ చేశారు. గొల్లప్రోలు క్రికెట్ ఆడుతున్న యువతను మన గొల్లప్రోలు కి పేరు తెచ్చే విధంగా ఉండాలని ఆయన తెలియజేశారు. క్రీడల ద్వారా యువతకు సాధికారత: కొంచెం మద్దతుతో (కొంచెం మద్దతిస్తే), యువత సంకల్ప శక్తి, పట్టుదల మరియు బలం (విల్ పవర్, పట్టుదల, శక్తి) ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించవచ్చని ఆయన నొక్కి చెప్పారు.క్రీడా మౌలిక సదుపాయాల క్రీడలతోనే రాష్ట్ర అభివృద్ధి" (క్రీడల ద్వారా రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది)."పట్టుదల ఉంటే విజయం ఖాయం" (నిర్ణయం ఉంటే విజయం ఖాయం)."ఏపీ యువత క్రీడల్లో దూసుకుపోవాలి" (ఆ్రా యువత క్రీడల్లో ముందుకు సాగాలి)."మీకు మేమున్నాం" (మీకు మద్దతు ఇవ్వడానికి మేము ఇక్కడ ఉన్నాము అని టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు డైనమైట్ టీం కు చీ. రాజా, ని వెంకటేష్, స్త్ర. వెంకటేష్. ఎ. ప్రసాద్, ఎష్ట్ర. శ్రీరామ్, బి, సూర్య . తదితర క్రికెట్ ఆడుతున్న యువతకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్లలో పెరుగుతున్న డివిజన్లు

**విశాఖపట్టణం :** ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కడ 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంబ్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

## చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

**తిరుపతి :** ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనునమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు.

## బిజినెస్

### పెట్రోకెమికల్ ఉత్పత్తులపై కస్టమ్స్ సుంకాన్ని మినహాయించిన ప్రభుత్వం



పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ సరఫరాలో అంతరాయాలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్రోకెమికల్ ముడిసరుకులపై ఆధారపడిన పరిశ్రమలకు కేంద్రం తాత్కాలిక ఉపశమన చర్యలను ప్రకటించింది. ప్రధానంగా వీటి ధరలు పెరిగితే, ప్రజలపై భారం పడుతుందనే కారణంతో ప్రభుత్వం పరిష్కార నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కీలక పెట్రోకెమికల్ ఉత్పత్తులపై దిగుమతి సుంకాన్ని మినహాయించింది. ఈ నిర్ణయం గురువారం(ఏప్రిల్ 2) నుంచి జూన్ 30 వరకు పరిమిత కాలం వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దేశీయంగా పరిశ్రమలకు ముఖ్యమైన పెట్రోకెమికల్ ముడిసరుకు లభ్యత, సరఫరాకు ఇబ్బందుల్లేకుండా, వీటిపై ఆధారపడిన రంగాలకు ఖర్చుల భారం తగ్గించాలని భావిస్తున్నాం. దీనివల్ల కీలక ఫార్మా, ఆటో, టెక్స్‌టైల్స్, ప్లాస్టిక్, కెమికల్ రంగాలకు ప్రయోజనం కలుగుతుంది. సుంకం మినహాయింపు ఇచ్చిన పెట్రోకెమికల్స్‌లో మిథనాల్, వినైల్ క్లోరైడ్ మోనోమర్, అన్‌శాచురేటెడ్ పాలిస్టర్ రెసిన్స్, అన్‌హైడ్రస్ అమోనియా, స్టీరేన్ బ్యుటడిన్, డైక్లోరోమిథేన్, పాలీ బ్యూటడిన్ ఉన్నాయి. పాలిఇథిలీన్, పాలిప్రొపిలీన్, పాలిస్టైరీన్, పాలివినైల్ క్లోరైడ్, పాలిఇథిలీన్ టెరెఫ్తలేట్ చిప్స్ వంటి పాలిమర్లు ఉన్నాయి.

### మహీంద్రా కీలక నిర్ణయం.. ఏప్రిల్ 6 నుంచి పెరగనున్న ధరలు



మహీంద్రా వాహనాలు కొనుగోలు చేసే వారికి ఊహించని షాక్ తగిలింది. తమ వాహనాల ధరలను పెంచబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది మహేంద్రా అండ్ మహీంద్రా కంపెనీ. మార్కెట్లో మహేంద్రా కంపెనీకి మంచి డిమాండ్ ఉన్న సంగతి తెలిసిందే. చాలా మంది, మిగతా కంపెనీలను కాదని ఈ మహేంద్ర కంపెనీకి సంబంధించిన కార్లు, ఇతర వాహనాలు కొనుగోలు చేస్తూ ఇంట్రెస్ట్ చూపిస్తారు. అయితే అలాంటి వారికి షాక్ ఇస్తూ, తాజాగా ఈ మహేంద్రాకు సంబంధించిన వాహనాల ధరలను అమాంతం పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. నాన్-ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాల ధరలను గరిష్టంగా 2.5% పెంచబోతున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇక మొత్తం వాహన పోర్ట్ పోలియోపై ధరల పెంపు సగటున 1.6 పర్సెంటేజ్ ఉంటుందని వివరణ ఇచ్చింది మహేంద్రా కంపెనీ. ఇక పెంచిన ధరలు ఏప్రిల్ ఆరవ తేదీ నుంచి అమలులోకి వస్తాయని కీలక ప్రకటన చేసింది. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాల భారాన్ని తగ్గించుకునేందుకుగాను తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. ఇక ఈ పెంపుదల నేపథ్యంలో మోడల్, వేరియంట్ ను బట్టి వాహనాల ధర వేరువేరుగా పెరుగుతుంది. అటు ఇటీవల మహేంద్ర నుంచి వచ్చిన బీఈ 7బీూ వెహికల్ ధర మాత్రం మొదటి నలభై వేల మంది కొనుగోలుదారులకు మాత్రమే పెరగబోదని స్పష్టం చేసింది. ఆ తర్వాత కొనుగోలు చేసిన వాళ్లందరికీ పెంపుదల వర్తిస్తుందని మహీంద్రా వెల్లడించింది.

# యుద్ధ సెగతో తయారీ రంగం కుదేలు



అమెరికా యుద్ధోన్మాదం, అధిక టారిఫ్‌లు భారత తయారీ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోన్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణతో మార్చి నెలలో తయారీ రంగ పీఎంఐ 53.9కి పడిపోయిందని హెచ్ఎస్‌బీసీ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పీఎంఐ) వెల్లడించింది. ఇంతక్రితం నెల ఫిబ్రవరిలో 56.9 పాయింట్లుగా ఉండగా.. మార్చి నాటికి అది ఒక్కసారిగా 53.9 పాయింట్లకు తగ్గి నాలుగేండ్ల కనిష్టానికి దిగజారింది. జూన్ 2022 తర్వాత నమోదైన అత్యల్ప ఉత్పత్తి ఇదే కావడం గమనార్హం. సాధారణంగా 50 పైన ఫఈఎంఐ ఉంటే మెరుగ్గా.. దిగువన ఉంటే ప్రతికూలంగా ఉన్నట్లుగా గుర్తిస్తారు. గత రెండేండ్లలో ఎప్పుడూ లేనంతగా కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి సామర్థ్యం మందగించాయి. ముడిసరుకుల ధరలు మూడున్నరేండ్ల గరిష్టానికి చేరడం తయారీదారుల నడ్డి విరుస్తోంది. ఖర్చులు పెరిగినా పోటీ తట్టుకోవడానికి విక్రయ ధరలను పెంచలేకపోవడం వల్ల కంపెనీల లాభాలు ఆవిరవుతున్నాయి. డిమాండ్ తగ్గడం, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి భారత పారిశ్రామిక వేగాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయని హెచ్ఎస్‌బీసీ విశ్లేషించింది. "తీవ్రమైన మార్కెట్ పోటీ, ముడిసరుకుల ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి వల్ల కొత్త ఆర్డర్ల ప్రవాహం నెమ్మదించింది. ముఖ్యంగా అల్యూమినియం, రసాయనాలు, ఇంధనం, జనపనార, తోలు, వస్త్రాలు, ఉక్కు వంటి వస్తువుల ధరలు గత మూడేండ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. దీనివల్ల తయారీదారులపై పెట్టుబడి భారం పెరిగినప్పటికీ, వినియోగదారులకు చేరే తుది వస్తువుల ధరలను కంపెనీలు ప్రస్తుతానికి నియంత్రణలోనే ఉంచుతున్నాయి." అని హెచ్ఎస్‌బీసీ చీఫ్ ఇండియా ఎకనామిస్ట్ ప్రాంజల్ భండారీ పేర్కొన్నారు. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి సామర్థ్యం 2022 మధ్య కాలం తర్వాత ఎన్నడూ లేనంత నిదానంగా నమోదవ్వడం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడం, మార్కెట్ పరిస్థితులు సవాలుగా మారడంతో డిమాండ్ భారీగా మందగించింది. ముడి ఖర్చులు ఆకాశాన్నంటుతున్నప్పటికీ, ఉన్న కస్టమర్లను కాపాడుకోవడానికి, కొత్త వారిని ఆకర్షించడానికి కంపెనీలు తమ విక్రయ ధరలను పెంచలేకపోతున్నాయి. దీనివల్ల తయారీదారుల లాభాల మార్జిన్లు కుంచించుకుపోతున్నాయి. అంతిమంగా పెరుగుతున్న వ్యయాలు, తగ్గుతున్న డిమాండ్‌తో భారత పరిశ్రమలు కుదేలవుతున్నాయి.

# తీవ్ర ఆర్థిక సంక్షోభ దిశగా భారత్



దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం దిశగా సాగుతోందని మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఇఎ) అరవింద్ సుబ్రమణ్యం హెచ్చరించారు. యుద్ధం వల్ల చమురు, గ్యాస్, ఎరువుల సరఫరా నిలిచిపోవడం వల్ల దేశ జిడిపి 1 శాతం పైగా పడిపోయి, ద్రవ్యోల్బణం 1.5 శాతం పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు ఎంతో కాలం కొనసాగవని, చివరికి సామాన్యుడిపై ధరల భారం పడక తప్పదని విశ్లేషించారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన స్తబ్దత ముప్పులో ఉందన్నారు. అంతర్జాతీయంగా చమురు, సహజ వాయువు, ఎరువుల సరఫరా గొలుసు దెబ్బతినడం వల్ల భారత్ వంటి దిగుమతులపై ఆధారపడిన భారత్ రెండంచుల నష్టాన్ని చవి చూడబోతోందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే గ్యాస్ కొరత కారణంగా రెస్టారెంట్లు మూతపడటం వంటి ఆర్థిక మందగమన సంకేతాలు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత సంక్షోభం నుండి గట్టెక్కడానికి ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ వీలైతే అక్కడ నుండి తక్కువ ధరకే ఇంధన, ఎరువుల నిల్వలను యుద్ధ ప్రాతిపదికన సేకరించాలని సుబ్రమణ్యం సూచించారు. దేశీయంగా ఎక్సైజ్ సుంకాల కోత, సబ్సిడీల వంటి చర్యలు స్వల్పకాలిక ఉపశమనాన్ని ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలం పాటు పెరిగిన భారాలను ప్రభుత్వం మోయలేదన్నారు. చివరికి ఆ భారం సామాన్య వినియోగదారుడిపైనే వేయనుం దన్నారు. భారీ అప్పుల కారణంగా ప్రభుత్వాలకు ఆర్థికంగా నిలదొక్కుకునే శక్తి తగ్గిపోవడం ఈ సంక్షోభంలో మరో ప్రధాన ప్రతికూలాంశమన్నారు. రూపాయి విలువ పతనం కావడం కూడా విధానకర్తలకు ఒక గట్టి సవాలేనని అన్నారు. ఈ సంక్షోభాన్ని ఒక గుణపాఠంగా భావించి, భవిష్యత్తులో శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్నారు.. దీర్ఘకాలిక వ్యూహంతో పునరుత్పాదక ఇంధన వనరులను పెంచుకోవడం, కీలక వస్తువుల వ్యూహాత్మక నిల్వలను నిర్మించుకోవడం ద్వారానే ఇలాంటి ప్రపంచ స్థాయి దిగ్బంధనాలను ఎదుర్కోగలమన్నారు.

## స్పోర్ట్స్

# చరిత్ర సృష్టించిన చెన్నై సూపర్ కింగ్స్



చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చరిత్ర సృష్టించింది. ఐపీఎల్‌లో అత్యధిక సార్లు 200 ప్లస్ స్కోర్లు చేసిన జట్టుగా అవతరించింది. 2026 ఎడిషన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో ఇవాళ (ఏప్రిల్ 3) జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచ్‌లో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోర్ చేసిన ఆ జట్టు.. 36వ సారి 200 ప్లస్ మార్కును తాకింది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు ఈ రికార్డు సీఎస్‌కే, ఆర్సీబీ (35) పేరిట సంయుక్తంగా ఉండేది. ఈ విభాగంలో సీఎస్‌కే, ఆర్సీబీ తర్వాతి స్థానాల్లో పంజాబ్ కింగ్స్ (32), ముంబై ఇండియన్స్ (31), కేకేఆర్ (29) ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక టీమ్ స్కోర్ రికార్డు సన్‌రైజర్స్ హైదరాబాద్ పేరిట ఉంది. 2024 ఎడిషన్‌లో ఆ జట్టు 3 వికెట్ల నష్టానికి ఏకంగా 287 పరుగులు చేసింది. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే ఆయుశ్ మాత్రే (73) అర్ధ సెంచరీతో సత్తా చాటడంతో భారీ స్కోర్ చేసింది. శివమ్ దూబే (45 నాటౌట్), సర్ఫరాజ్ ఖాన్ (32) ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా.. రుతురాజ్ గైక్వాడ్ (28) పర్వాలేదనిపించాడు. సంజూ శాంసన్ (7), కార్తీక్ శర్మ (1) నిరాశపరిచారు. పంజాబ్ బౌలర్లలో విజయ్ కుమార్ 2, చహల్, జన్సెన్, బార్ట్‌లెట్ తలో వికెట్ తీశారు. అనంతరం 210 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ సైతం ధాటిగా ఆడుతుంది. 8 ఓవర్లలోనే ఆ జట్టు వికెట్ నష్టానికి 88 పరుగులు చేసింది. ప్రియాంశ్ ఆర్య (39) విధ్వంసం సృష్టించి ఔట్ కాగా.. ప్రభ్‌సిమ్రన్ (38), కూపర్ కన్నోల్లీ (7) క్రీజ్‌లో ఉన్నారు. ప్రియాంశ్ ఆర్యను మ్యాట్ హెన్రీ క్లీన్ బౌల్డ్ చేశాడు.

### సత్తా చాటిన శ్రేయస్.. పంజాబ్ ఖాతాలో వరుసగా రెండో విజయం



ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 3) జరిగిన మ్యాచ్‌లో సీఎస్‌కేపై పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. తద్వారా ప్రస్తుత ఎడిషన్‌లో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయాలు నమోదు చేసింది. సీఎస్‌కే విషయానికొస్తే.. ఈ జట్టుకు ఇది వరుసగా రెండో ఓటమి. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి, తాజాగా పంజాబ్ చేతిలో పరాజయంపాలైంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఆయుశ్ మాత్రే (73) అర్ధ సెంచరీతో సత్తా చాటగా.. శివమ్ దూబే (45 నాటౌట్), సర్ఫరాజ్ ఖాన్ (32) రాణించారు. రుతురాజ్ గైక్వాడ్ (28) పర్వాలేదనిపించగా.. సంజూ శాంసన్ (7), కార్తీక్ శర్మ (1) నిరాశపరిచారు. పంజాబ్ బౌలర్లలో విజయ్ కుమార్ 2, చహల్, జన్సెన్, బార్ట్‌లెట్ తలో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనను ధాటిగా ప్రారంభించిన పంజాబ్ మరో 8 బంతులు మిగిలుండగానే (18.4 ఓవర్లు) 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆదిలో ప్రియాంశ్ ఆర్య (39) విధ్వంసం సృష్టించి ఔట్ కాగా.. ప్రభ్‌సిమ్రన్ (43), కూపర్ కన్నోల్లీ (36), శ్రేయస్ అయ్యర్ (50) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌లు ఆడి గెలుపుకు పునాది వేశారు. ఆఖర్లో శశాంక్ సింగ్ (14 నాటౌట్), స్టోయినిస్ (9 నాటౌట్) ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా పంజాబ్‌ను గెలుపు తీరాలు దాటించారు. సీఎస్‌కే బౌలర్లలో మ్యాట్ హెన్రీ, అన్షుల్ కంబోజ్ తలో 2 వికెట్లు తీశారు. సీఎస్‌కే సొంతగడ్డపై భారీ స్కోర్ చేసినా, దాన్ని కాపాడుకోలేకపోయింది.

# త్వరలో ఐపీఎల్‌లో 94 మ్యాచ్‌లు..?



ఐపీఎల్‌లో మ్యాచ్‌ల సంఖ్యను పెంచేందుకు బీసీసీఐ కసరత్తులు చేస్తోంది. భవిష్యత్తులో మొత్తం మ్యాచ్‌ల సంఖ్యను 94కు పెంచే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించారు. ప్రస్తుతం 10 జట్లతో ఐపీఎల్ సీజన్‌లో 74 మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. 2021 వరకు ఐపీఎల్‌లో 8 జట్లే ఉండగా.. తర్వాతి ఏడాది కొత్తగా గుజరాత్ టైటాన్స్, లఖ్‌నవూ జెయింట్స్ రావడంతో ఈ సంఖ్య పదికి చేరింది. మ్యాచ్‌లు 60 నుంచి 74కి పెరిగాయి. ప్రస్తుతం.. ప్రతి సీజన్‌లో ఒక్కో ఫ్రాంచైజీ.. ఇతర జట్లలోని ఐదింటితో రెండుసార్లు, నాలుగు జట్లతో ఒక్కోసారి తలపడుతోంది. అనంతరం ఫైనల్ సహా ప్లేఆఫ్స్‌లో మొత్తం నాలుగు మ్యాచ్‌లు జరుగుతాయి. ఒకవేళ టోర్నమెంట్‌ను 94 మ్యాచ్‌లకు విస్తరిస్తే.. ప్రతి జట్టు ఇతర జట్లతో రెండుసార్లు తలపడాల్సి ఉంటుంది. తద్వారా ప్రతి సీజన్‌లో ఒక్కో జట్టు మొత్తం 18 మ్యాచ్‌లు ఆడుతుంది. టీ20 క్రికెట్‌పై అభిమానులకు ఆసక్తి పెరుగుతున్న దృష్ట్యా ఐపీఎల్‌ను మరింత విస్తృతపరచాలనే ఆలోచన ఉందని అరుణ్ ధుమాల్ పేర్కొన్నారు. అందువల్లే ఈ లీగ్‌లో 94 మ్యాచ్‌లు ఆడించాలని అనుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడు ప్రతి జట్టు వేరే జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడే అవకాశం లభిస్తుందన్నారు. గత కొన్నేళ్లుగా జరుగుతున్న మార్పులను గమనిస్తే, కొన్ని ద్వైపాక్షిక మ్యాచ్‌లపై ఆసక్తి తగ్గుతూ వస్తోందని.. అందుకే ఆయా దేశాలు తమ సొంత లీగ్‌లను ఏర్పాటు చేసుకుంటున్నాయని తెలిపారు.



## నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు..

సీనియర్ నటి సోనాలి బింద్రే, ఆమె భర్త గోల్డీ బెహ్ల్‌లు మహారాష్ట్రలో ఒక భూ వివాదంలో చిక్కుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పుణే సమీపంలోని లోనావాలాలో వీరికి ఉన్న ఫామ్‌హౌస్‌కు ఆనుకుని ఉన్న భూమిని ఆక్రమించుకున్నారంటూ ఒక స్థానిక రైతు అధికారులను ఆశ్రయించారు.సోనాలి దంపతులు తమ ఆస్తి చుట్టూ ప్రహరీ గోడను నిర్మించే క్రమంలో, తన పట్టా భూమిని కలిపేసుకోవడమే కాకుండా, తన పొలానికి వెళ్లే దారిని కూడా మూసేశారని ఆ రైతు ఆరోపిస్తున్నారు. దీనివల్ల తాను వ్యవసాయం చేసుకోలేక ఆర్థికంగా నష్టపోతున్నానని, తనకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. తాజాగా, ఈ వివాదంపై సోనాలి బింద్రే ఘాటుగా స్పందించారు. ఆ రైతు చేస్తున్నవన్నీ పచ్చి అబద్ధాలని, తాము చట్టప్రకారం కొనుగోలు చేసిన భూమిలోనే నిర్మాణాలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. "మా దగ్గర అన్ని రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయి. నిజానికి ఆ రైతు మమ్మల్ని భయపెట్టి, మా నుండి భారీగా డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నాడు. అతనే మమ్మల్ని వేధిస్తున్నాడు" అని సోనాలి ఎదురుదాడికి దిగారు. ప్రస్తుతం ఈ వివాదం రెవెన్యూ శాఖ అధికారుల వద్దకు చేరింది. అధికారులు త్వరలోనే ఆ వివాదాస్పద భూమిని సర్వే చేసి, ప్రభుత్వ రికార్డుల ప్రకారం సరిహద్దులను నిర్ణయించాలని నిర్ణయించారు. సర్వే రిపోర్ట్ వచ్చిన తర్వాతే ఆ భూమి అసలు ఎవరికి చెందుతుంది? రైతు ఆరోపణల్లో నిజమెంత? లేదా సోనాలి చెబుతున్నట్లు అది బ్లాక్ మెయిల్ ప్రయత్నమా? అనేది తేలనుంది.

# ఒక గొప్ప సినిమాలో భాగమైనందుకు చాలా గర్వంగా ఉంది

పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త విరామం ఇచ్చిన టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్, ఇప్పుడు ఒక భారీ ప్రాజెక్టుతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఇటీవల 'భగవంత్ కేసరి', 'కన్నప్ప' వంటి చిత్రాల్లో మెరిసిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన 'రామాయణ' చిత్రంలో భాగమైనట్లు అధికారికంగా ప్రకటించింది. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ నితీష్ తివారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పౌరాణిక గాథలో కాజల్ కీలక పాత్ర పోషిస్తోంది. గత కొంద్దికాలంగా ఈ సినిమాలో కాజల్ రావణాసురుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనుందని వార్తలు రాగా, తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఆ వార్తలను నిజం చేసింది. రామాయణ గ్లింప్స్‌ను షేర్ చేస్తూ.. "ప్రతి తరం శ్రీరాముడి పేరుతోనే పెరిగారు. ఇప్పుడు యావత్ ప్రపంచం మొత్తం మర్యాద పురుషోత్తముడైన ఆ రాముడిని దర్శించుకోబోతోంది. ఇలాంటి ఒక గొప్ప దృశ్యకావ్యంలో నేను కూడా భాగమైనందుకు చాలా గర్వపడుతున్నాను" అని ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. అయితే, కాజల్‌ను సీత పాత్రలో చూడాలనుకున్న అభిమానులు, ఆమె మండోదరిగా నటిస్తుండటంతో కొంత నిరాశ వ్యక్తం చేసినా, ఆమె నటనపై మాత్రం భారీ అంచనాలు పెట్టుకున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ డియోల్ వంటి దిగ్గజ నటులు నటిస్తున్నారు.



# టొవినో థామస్ సినిమా నుంచి అప్డేట్




మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'పళ్లిచట్టంబి'. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్స్‌పై నౌఫల్, బ్రిజీష్, చాణక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు.డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన అప్డేట్స్ అన్నీ ఆకట్టుకోగా.. ఈ సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఈ నెల 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇక ప్రమోషన్స్ భాగంగా ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. గుడ్ ఫ్రైడే స్పెషల్‌గా రేపు 5వ తేదీన ట్రైలర్ రాబోతున్నట్లు తెలుపుతూ.. 'సిద్ధంగా ఉండండి.. నిరీక్షణ దాదాపు ముగిసింది.. 05-04-2026 ఉదయం 11:11 గంటలకు ట్రైలర్ రాబోతున్నది.. 'పళ్లిచట్టంబి' ప్రపంచాన్ని వీక్షించండి.. ఏప్రిల్ 10, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్నది' అంటూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్.

# 'జెట్లీ' నుంచి ప్రమోషనల్ సాంగ్ రిలీజ్




'మత్తు వదలరా' సినిమాతో ఆడియన్స్‌ను కడుపుబ్బ నవ్వించిన టాలీవుడ్ మోస్ట్ క్రేజీ కాంబో సత్య – రితేష్ రాణా ఇప్పుడు మళ్లీ 'జెట్లీ'తో సినిమాతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేయడానికి సిద్ధం అవుతున్నారు.క్లాప్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా 'సత్య ఈజ్ నాట్ జెట్లీ' అనే ప్రమోషనల్ సాంగ్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రజెంట్ ఈ సాంగ్ నెట్టింట వైరల్ అవుతూ ట్రెండ్ అవుతోంది. సత్య బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా ఈ పాటను ఎంతో ఫన్నీగా, ఎనర్జిటిక్‌గా డిజైన్ చేశారు. ఈ క్రేజీ సాంగ్‌కు కాలభైరవ అదిరిపోయే ఎలక్ట్రానిక్ బీట్స్‌తో మ్యూజిక్ ఇచ్చారు.ముఖ్యంగా విజయ్ పోలకి కొరియోగ్రఫీలో సత్య వేసిన స్టెప్పులు చూస్తుంటే మతిపోవాల్సిందే. విజువల్స్ ఎంతో కలర్‌ఫుల్‌గా ఉంటూ ఆడియన్స్‌ను ఇన్‌స్టాంట్‌గా అట్రాక్ట్ చేస్తున్నాయి. సత్య కేవలం కామెడీ మాత్రమే కాదు, అద్భుతంగా డ్యాన్స్ కూడా చేయగలనని ఈ పాటతో నిరూపించారు. ప్రమోషనల్ సాంగ్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఈ సినిమాతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. గ్లామరస్‌గా కనిపిస్తూనే సత్యతో కలిసి స్టైలిష్ మూవ్స్‌తో అదరగొట్టింది. కాగా.. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయబోతున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,